విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 153 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 22 జూన్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 153 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 22 SATURDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# పవన్‌కు లక్కీ నంబర్ ఖరారైనట్లేనా? సీట్ల నుంచి ప్రమాణం వరకూ అదే..!



అమరావతి :జనసేనాని పవన్ కళ్యాణ్ గత ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత అన్ని విషయాల్లోనూ జాగ్రత్తలు తీసుకోవడం మొదలుపెట్టారు. ఓ పద్దతి ప్రకారం బీజేపీతో ముందుగా పొత్తు పెట్టుకోవడం, ఆ తర్వాత టీడీపీతో జత జట్టడం, ఆ తర్వాత ఈ రెండు పార్టీలను కలపడం, ఈసారి ఎన్నికల్లో రెండు పార్టీలతో ఉమ్మడిగా ప్రచారం చేయడం, మ్యానిఫెస్టో పంచుకోవడం ఇలా ప్రతీ విషయంలోనూ పవన్ తీసుకున్న జాగ్రత్తలు కలిసొచ్చి ఇవాళ డిప్యూటీ సీఎంతో పాటు రెండు మంత్రిపదవుల్ని దక్కించుకున్నారు.అయితే పవన్ కళ్యాణ్ కు అనుకోకుండా 21 సంఖ్య మాత్రం వెంటాడుతోంది. తొలుత చంద్రబాబు నుంచి పొత్తులో భాగంగా 24 సీట్లు తీసుకున్న పవన్ కు ఆ తర్వాత అందులో మూడు సీట్లు వదులుకోవాల్సి వచ్చింది. దీంతో జనసేన 21 సీట్లే తీసుకోవాల్సిన పరిస్దితి ఎదురైంది. అయినా పవన్ చలించలేదు. పొత్తు ఉంటే చాలని, వైసీపీ వ్యతిరేక ఓటు చీలకుండా ఉంటే గెలుపు తమదే అనుకున్నారు. దాని ఫలితంగా ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ తో 21కి 21 ఎమ్మెల్యేలను గెలిపించుకున్నారు.అంతే కాదు ఇవాళ జూన్ 21న ఆ 21 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రమాణస్వీకారం కూడా చేశారు. దీంతో పవన్ కళ్యాణ్ కు 21 లక్కీ నంబర్ గా మారిపోయింది. పవన్ ఊహించకుండానే 21 నంబర్ తో ఆయనకు అనుబంధం ఏర్పడిపోవడం కాకతాళీయంగా కనిపిస్తోంది. దీంతో పవన్, జనసేన లక్కీ నంబర్ 21పై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది.మొదట్లో చంద్రబాబు నుంచి పవన్ 21 సీట్లు తీసుకున్నప్పుడు వైసీపీ శ్రేణులు ఆ నంబర్ పై ట్రోలింగ్ చేసేవి. రెండు సీట్లలో పోటీ చేసి ఒక్కటీ గెలవలేదని సింబాలిక్ గా 21ని చెప్పేవి. కానీ ఇప్పుడు పవన్ వరుస విజయాలతో ఆ 21 కాస్తా లక్కీ నంబర్ గా మారిపోయింది. దీంతో 21తో పవన్ ను, జనసేనను ట్రోలింగ్ చేసిన నోళ్లన్నీ ఒక్కసారిగా మూతపడినట్లయింది.

# నీట్ కౌన్సెలింగ్ వాయిదాకు సుప్రీం నిరాకరణ



దిల్లీ: వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్-యూజీ ప్రవేశ పరీక్ష 2024' పేపర్ లీక్ అయ్యిందని తేలడం తీవ్ర దుమారం రేపుతోంది.ఈ క్రమంలో పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి తాజాగా దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీం ధర్మాసనం.. కౌన్సెలింగ్ ప్రక్రియను వాయిదా వేసేందుకు నిరాకరించింది. జులై మొదటి వారంలో నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలు కానున్న సంగతి తెలిసిందే.నీట్ పరీక్ష వ్యవహారంపై దర్యాప్తు జరిపించడంతోపాటు ఆ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కోరుతూ దాఖలైన కొత్త పిటిషన్లపై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ విచారించింది. వీటిపై దాఖలైన పిటిషన్లను జులై 8 నుంచి విచారించనున్నందున.. జులై మొదటి వారంలో మొదలు కానున్న కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. అందుకు నిరాకరించిన సుప్రీం ధర్మాసనం.. తాజాగా దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలని ఎన్‌టీఏకు నోటీసులు జారీ చేసింది. వీటిని పెండింగ్ పిటిషన్లతో కలిపి జులై 8న విచారిస్తామని పేర్కొంది.మరోవైపు మేఘాలయలోని ఓ పరీక్ష కేంద్రంలో నీట్‌కు హాజరైన అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్రంతోపాటు ఎన్‌టీఏకు సుప్రీం కోర్టు నోటీసులు జారీచేసింది. పరీక్ష సమయంలో తాము 45 నిమిషాలు నష్టపోయామని, గ్రేస్ మార్కులు పొందిన 1563 అభ్యర్థుల జాబితాలో తమను చేర్చి.. జూన్ 23న నిర్వహిస్తోన్న పరీక్షకు అవకాశం కల్పించాలని కోరారు.

# ఏపీ డీజీపీగా బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావు



మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపీగా సీహెచ్ ద్వారకా తిరుమలరావు బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను దర్శించుకున్నారు.అనంతరం మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఆ తర్వాత నూతన డీజీపీగా సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఏడీజీ శంకరబత్ర బాగ్చీ, కేవల్ మీనా, అతుల్ సింగ్, ఐజీ వినీత్ బ్రిజ్ లాల్, శ్రీకాంత్, డీఐజీ రాజకుమారి, నవీన్ జెట్టి, మోహన్ రావు తదితరులు ద్వారకా తిరుమలరావుకు అభినందనలు తెలిపారు.1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారైన ద్వారకా తిరుమలరావు ప్రస్తుతం రాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారుల సీనియారిటీ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. కర్నూలు ఏఎస్పీగా మొట్టమొదటి పోస్టింగ్ చేపట్టారు. తర్వాత కామారెడ్డి, ధర్మవరంలో



ఏఎస్పీగా పనిచేశారు. నిజామాబాద్ జిల్లా ఆపరేషన్స్ విభాగం అదనపు ఎస్పీగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఎస్పీగా పదోన్నతి పొందాక... అనంతపురం, కడప, మెదక్ జిల్లాలతో పాటు విజయవాడ రైల్వే, సీఐడీ, సీబీఐ విభాగాల్లో ఎస్పీగా పనిచేశారు. అనంతపురం, హైదరాబాద్ రేంజ్‌లతో పాటు ఎస్ఐబీలో డీఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆక్టోపస్, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ విభాగాల్లో ఐజీగా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా, రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జూన్ నుంచి ఇప్పటి వరకు ఆర్టీసీ ఎండీగా పనిచేశారు. తిరుమలరావుకు నిక్కచ్చిగా వ్యవహరించే సమర్థ అధికారిగా పోలీసు శాఖలో గుర్తింపు ఉంది.

# ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవం-ప్రస్థానమిదే..

ఏపీలో అధికార కూటమి స్పీకర్ గా నిలబెట్టిన టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్పీకర్ గా అయ్యన్నపాత్రుడు తరఫున ఇవాళ కూటమి నేతలు అసెంబ్లీ కార్యదర్శికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.గడువు ముగిసేలోగా ఇతర నామినేషన్లేవీ రాకపోవడంతో అయ్యన్నపాత్రుడు స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అధికారులు ప్రకటించారు. ఇవాళ ఉదయం అయ్యన్నపాత్రుడు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు.ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడు నేపథ్యాన్ని ఓసారి పరిశీలిస్తే.. ఎన్టీఆర్ 1983లో పార్టీ స్థాపించి తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన బీసీ నేత. 1983 నుంచి ఇప్పటివరకూ ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఆయన నర్సీపట్నం నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్లలో పలుమార్లు మంత్రిగా వ్యవహరించిన అనుభవం ఉంది. నర్సీపట్నం నుంచి మరోసారి గెలిచిన ఆయన్ను కేబినెట్లోకి తీసుకునే అవకాశం లేకపోవడంతో చంద్రబాబు స్పీకర్ గా అవకాశం కల్పించారు.ఇవే తనకు చివరి ఎన్నికలుగా ప్రకటించిన అయ్యన్నపాత్రుడు తనతో పాటు కుమారుడు చింతకాయల విజయ్ ని కూడా ఎంపీగా అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే చంద్రబాబు మాత్రం అయ్యన్నకు మాత్రమే ఎమ్మెల్యే సీటు ఇచ్చారు. దీంతో అయిష్టంగానే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన అయ్యన్న మరోసారి చంద్రబాబు కేబినెట్లో మంత్రి పదవి ఆశించారు. అయితే ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో మంత్రి పదవి ఇవ్వలేకపోయిన చంద్రబాబు.. స్పీకర్ గా మాత్రం అవకాశం ఇచ్చారు. దీంతో అయ్యన్న సంతోషంగానే కనిపిస్తున్నారు.స్పీకర్ గా ఎన్నిక కావడం సంతోషం గా ఉందని అయ్యన్నపాత్రుడు తెలిపారు. గతంలో ఎమ్మెల్యే గా, మంత్రిగా, ఎంపీ గా పని చేసానని, స్పీకర్ గా కుర్చీలో కూర్చున్న తర్వాత పార్టీ గుర్తు రాకూడదని అయ్యన్న పేర్కొన్నారు. గౌరవ విపక్ష సభ్యులకు కూడా అసెంబ్లీలో ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.



వారికి కూడా అధికార పక్షంగా పాటు మాట్లాడేందుకు సమయం ఇస్తానని, నా పనితీరు మీరే చూస్తారన్నారు.

# సీజనల్ వ్యాధుల కట్టడిపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష



అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల కట్టడిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు.ఈ సమావేశానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు. 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వ్యవహారంపై అధికారులను పవన్ నిలదీశారు. స్థానిక సంస్థలకు నిధులు ఎందుకు ఇవ్వలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఆ నిధులను సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎంత మేర మళ్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విజయవాడలో డయేరియా కేసులు ఉత్పన్నం కావడానికి తాగునీటి సరఫరాలో లోపాలే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. మలేరియా సహా వివిధ రకాల అంటువ్యాధుల నివారణ, నీటి ద్వారా సంక్రమిత వ్యాధుల నియంత్రణ, సంసిద్ధతపై మంత్రులు, అధికారులతో చర్చించారు.

# విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోంది




విజయవాడ: డాక్టర్లు అవుదామని ఆశపడిన 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రతిష్టను దిగజార్చేలా నీట్ పేపర్ లీక్ స్కామ్ జరిగిందనే ఆధారాలు బయటపడ్డాయన్నారు.నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు విజయవా డలోని లెనిన్ కూడలిలో షర్మిల నిరసన కార్యక్రమం చేపట్టారు. పరీక్షకు ఆలస్యంగా వస్తే గ్రేస్ మార్కులు ఎలా ఇస్తారు? రెండు నిమిషాలు అదనపు సమయం ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. అవకతవకలు జరిగినా ఎన్టీయే మీద ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. భాజపా ప్రభుత్వాలు అధికారంలో ఉన్న బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనే పేపర్ లీక్ అయిందన్నారు. ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.


# సంక్షేమ శాఖలు సమర్థవంతంగా పనిచేయాలి

- సమర్థవంతంగా అడుగులు వేస్తే సంక్షేమం సార్థకం అవుతుంది
- ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి బాధ్యతగా కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్



రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్ 21 : జిల్లాలోని సంక్షేమ శాఖలు సమర్థవంతంగా పనిచేయాలి. **(మిగతా 3వ పేజీలో)**

# నియోజకవర్గం అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తా...



రాయల్ జర్నలిజ ( శింగనమల ) జూన్ 21 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికై అసెంబ్లీలోకి తొలిసారిగా అడుగుపెట్టిన శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శుక్రవారం అసెంబ్లీలో స్పీకర్ అధ్యక్షతన బండారు శ్రావణి శ్రీ అనే నేను శాసనం ద్వారా అంటూ... ప్రమాణ స్వీకారం చేశారు. అంతకన్నా ముందు తన కుటుంబ సభ్యులతో కలిసి విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో అమ్మవారిని దర్శించుకుని ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బయలుదేరారు. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ఆయన శింగనమల నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని అలాగే తనపై నమ్మకంతో తనకు ఎమ్మెల్యే పదవిని బహుకరించిన ప్రజలకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో తలెత్తే సమస్యలపై వెంటనే స్పందించి వాటి పరిష్కరణకు తనవంతుగా పూర్తి చేసేందుకై సత్వర చర్యలను తీసుకుంటానని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో శింగనమల టిడిపి సీటును కేటాయించి తమను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎంతో రుణపడి ఉంటానని, అలాగే తనను ఎమ్మెల్యేగా గెలిపించిన శింగనమల నియోజకవర్గం ఆరు మండలాల ప్రజలకు కూడా అదేవిధంగా రుణపడి ఉంటూ వారికి సేవలు అందిస్తానని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన చంద్రబాబు



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు కాసేపట్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు వెంకటపాలెం చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.అక్కడి నుంచి చంద్రబాబు అసెంబ్లీకి బయలుదేరారు. నేడు అసెంబ్లీలో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయిస్తారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రమాణం చేయనున్నారు.చంద్రబాబు రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీలోకి అడుగుపెడుతున్నారు. సీఎంగానే మళ్లీ సభలో అడుగు పెడతానని 2021లో ఆయన శపథం చేశారు. దాన్ని నిలబెట్టుకుంటూ ఆయన శుక్రవారం అసెంబ్లీలో అడుగుపెడుతున్నారు.

# అసెంబ్లీకి వెనుక గేటు నుంచి వచ్చిన జగన్



అమరావతి: వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణం చేసిన అనంతరం జగన్ సభలో ఉండకుండా ఛాంబర్‌కు వెళ్లిపోయారు. అంతకుముందు అసెంబ్లీ వెనుక గేటు నుంచి ప్రాంగణంలోకి జగన్ వచ్చారు. గతంలో ఆయన సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి మందడం మీదుగా సభకు వచ్చేవారు. అమరావతి రైతులు నిరసన తెలుపుతారని భావించి వేరే మార్గంలో సభకు వచ్చినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ప్రాంగణంలోకి వచ్చినా ఆయన లోపలికి వెళ్లలేదు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల తర్వాత వెళ్లారు. తన ప్రమాణస్వీకార సమయం వచ్చినపుడే సభలో జగన్ అడుగుపెట్టారు.

# ప్లాస్టిక్ కనికల తయారీ కంపెనీ ఆపాలి



భీమవరం,: కొల్లేరు 5వ కాంటూరు, నివాస ప్రాంతాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా పెడుతున్న ప్లాస్టిక్ కనికల తయారీ కంపెనీ ఆపాలని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ను ఆ ప్రాంతవాసులు కోరారు. భీమవరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ను ఆకివీడు సమతా నగర్ ప్రాంతవాసులు శుక్రవారం కలిసి వినతి పత్రాన్ని అందించారు.. ఈ సందర్భంగా ఆకివీడు వాసులు భైరి ఆంజనేయులు, ఓగిరాల ఏలీయా, డి. కల్యాణి, వి. శివరామరాజు, దారకొండ వెంకటేష్ లు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్ధాలను సేకరించి వాటిని కరిగించి ప్లాస్టిక్ కనికలుగా తయారు చేసే క్రమంలో కాలుష్యం వల్ల మా ప్రాంతం కాలుష్యమయం అయిపోతుందని, జబ్బుల పాలవుతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ కాంటూరుకు ఐదు కిలోమీటర్ల వరకు ఎటువంటి కాలుష్య పరిశ్రమలు పెట్టడానికి అనుమతి లేదని, కానీ ఐదవ కాంటూరు పరిధిలోనే ఈ కాలుష్య పరిశ్రమ పెట్టడానికి పనులు చేపట్టారని వారు తెలిపారు. పక్కనే ప్రభుత్వ ఆసుపత్రి నివాస ప్రాంతాలు, నిరంతరం ప్రజలు గుమికుడే రైల్వే స్టేషన్, డైలీ మార్కెట్, చేపల మార్కెట్, వంటి రద్దీ ప్రదేశాలు ఉన్నాయని, కాలుష్య పరిశ్రమ వీటి మధ్య ఉండడం వల్ల తీవ్ర నష్టాలు ఎదురవుతాయని అన్నారు. కాలుష్య ఫ్యాక్టరీ మా ప్రాంతంలో పెట్టకుండా ఆ పనులు నిలుపుదల చేయాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ను విసిట్ కి పంపుతానని తదుపరి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# యోగా డే సందర్భంగా చందలూరి అక్కాచెల్లెళ్ల ప్రతిభ



రాయల్ జర్నలిజం (జే పంగులూరు ) జూన్ 21 : చిన్నతనం నుంచే బిల్డింగ్. బ్రీతింగ్ . బ్యాలె ని%శీ%గ్ వంటి అంశాల్లో కటోర శ్రమ చేసిన అక్కాచెల్లెళ్లు నాయి పాము సుప్రియ శృతి రాష్ట్రస్థాయిలో ప్రధమ తిథియ స్థానాల్లో నిలిచారు ఈనెల 16న గుంటూరు అరండల పేటలోని. రుషి ప్రభాకర్ యోగ కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు ఇందులో 10 - 12 సంవత్సరాల విభాగంలో మొత్తం 25 మంది పోటీలో పాల్గొనగా చెల్లెలు శృతి ప్రథమ స్థానంలో నిలిచింది 12 15 సంవత్సరాల విభాగంలో 16 మంది పోటీలో పాల్గొనగా అక్క సుప్రియ ద్వితీయ స్థానం దక్కించుకుంది వీరిద్దరూ శుక్రవారం గుంటూరు లో జరిగే కార్యక్రమంలో బహుమతి అందుకొని ఉన్నట్టు వ్యాయామ ఉపాధ్యాయుని ప్రతిభ వెల్లడించారు జై పంగులూరు మండలం చందలూరు గ్రామానికి చెందిన నాయ పాము లాజర్ గొర్రెల కాపరిగా తల్లి మార్తమ్మ దినసరి కూలీగా ఉన్నారు చందలూరు ఉన్నంత పాఠశాలలో బాధ్యతలు స్వీకరించిన ప్రతిభ యోగాసనాలు వేసేందుకు ఆసక్తి చూపులు చూపుతున్న ఇద్దరు సోదరీమణులను గుర్తించారు అక్కచెల్లెల ఏకాగ్రత పట్టుదల గుర్తించిన పిఈటి వారికిసపోర్ట్ ఇచ్చారు 2023లో అస్సాం రాజస్థాన్లో జరిగిన జాతీయ యోగా పోటీలో శ్రుతికి అవకాశం దక్కింది అలాగే పశ్చిమగోదావరి జిల్లా వీర వాస లో జరిగిన రాష్ట్ర పోటీల్లో సుప్రియ కు రెండవ స్థానంలో నిలిచింది . తల్లిదండ్రుల సహకారంతో చిన్నారుల ప్రతిభను బయట ప్రపంచానికి చెప్పేందుకు ప్రయత్నిస్తున్నట్టు పి ఈ టీ.ప్రతిభ వెల్లడించారు ప్రస్తుతం శృతి .ఏడవ తరగతి సుప్రియ .తొమ్మిదో తరగతి చదువుతున్నారు.

# రాయల్ జూనియర్ కాలేజీలో మెగా వైద్య శిబిరం

రాయల్ జర్నలిజం ( జే పంగులూరు ) జూన్ 21 : గణేష్ రత్తయ్య చౌదరి అన్నపూర్ణముల జ్ఞాపకం జ్ఞాపకార్థం ఈనెల 24న రాయల్ జూనియర్ కాలేజీలో క్యాన్సర్ స్కానింగ్ ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుంది రోటరీ క్లబ్ పంగులూరు క్యాంప్ ఇంచార్జ్ చిలుకూరి వీరరాఘవయ్య ప్రెసిడెంట్ కరణం హనుమంతరావు సెక్రటరీ కాలి షావలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పంగులూరు మార్టూరు రోటరీ క్లబ్ స్వయత్తంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ప్రారంభిస్తారని తెలిపారు క్యాన్సర్ తోపాటు చర్మవ్యాధులు పళ్లకు సంబంధించిన అనేక రకాలచికిత్సలు చేస్తారని తెలిపారు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు వేల ఖర్చులతో కూడిన రొమ్ము క్యాన్సర్ ముఖద్వారం క్యాన్సర్ కు సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు అవగాహన గుండె సమస్యలు ఉన్నవారికి ఈసీసీ. ఈ సి హెచ్ ఓ. ఉచితంగా చేస్తానని చెప్పారు శిబిరానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రేషన్ కార్డ్ ఆధార్ తీసుకొని రావాలని కోరారు.

# పంట కాల్వలు ముందుగానే మరమ్మతులు చేయాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 21 : ఖరీఫ్ సీజన్ లో పంటల సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నందున పంట కాల్వలు ముందుగానే మరమ్మతులు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు జల వనరులు, పంట కాల్వలు, వ్యవసాయ అనుబంధ శాఖలతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు. బాపట్ల జిల్లాలో ప్రతి ఏటా జూలై నెలలో పంటల సాగు ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షాలు మొదలవుతున్న నేపథ్యంలో రైతులు సమాయత్తం అవుతారన్నారు. వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. రైతు పొలాలలోని మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ లో 1,41,916 ఎకరాలలో పంటల సాగుకు రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆమేరకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 1,045 క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు ఆయా మండలాలలో సిద్ధంగా ఉంచామన్నారు. జూన్ నెలలో సగటు వర్షపాతం నమోదయిందని చెప్పారు. వర్షాలు మొదలుకాగానే తదనుగుణంగా నీటి విడుదలకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని పంట కాల్వలకు 154 మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చెప్పారు. వీటికి సుమాఏడిరుగా రూ 13.43 కోట్లు నిధులు కావాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అధికారిక మంజూరు లభించగానే పనులు ప్రారంభించాలన్నారు. జల వనరులు, వ్యవసాయ, రెవిన్యూశాఖలు సంయుక్తంగా క్షేత్ర పరిశీలన చేసినప్పుడే ఆయకట్టు భూముల సవరణ, మార్పులు జరుగుతాయన్నారు. సాగునీరు విడుదలలో రైతులకు మేలు జరుగుతుందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై రామకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి కె.శ్రీనివాసరావు, జల వనరులు కృష్ణ పశ్చిమడెల్టా ఎస్ఈ ఉమామహేశ్వరరావు, కృష్ణ పశ్చిమడెల్టా ఈఇ మల్లికార్జున, జల వనరుల శాఖ ఈఇ మురళీకృష్ణ, ఉద్యాన వన శాఖ ఏడి జెనెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అత్యాచార, హత్య కేసును సవాలుగా తీసుకున్నాం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 21 : మహిళ అత్యాచార, హత్య కేసును సవాలుగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం ఉదయం బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈపురుపాలెం గ్రామంలోని సీతారాంపురం వద్ద రైల్వే ట్రాక్ సమీపంలోని ఘటనా స్థలాన్ని, మరణించిన మహిళ మృతదేహాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. సాక్షులతో మాట్లాడి నేరం జరిగిన తీరును గురించి తెలుసుకొని, కేసు దర్యాప్తు విషయంలో పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈపురుపాలెం గ్రామం సీతారాంపురంలో నివాసం ఉండే 21 సంవత్సరాల అవివాహిత మహిళ ఈరోజు ఉదయం సుమారు 5:30 నుండి 5:45 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లి తిరిగి రాకపోవడంతో వారి



కుటుంబ సభ్యులు వెతకగా రైల్వే ట్రాక్ దగ్గరలో మహిళ చనిపోయి పడి ఉండడాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అత్యాచారం చేసి అనంతరం హత్య చేసినట్లుగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, క్లూస్ టీం సహాయంతో మహిళ యొక్క చెప్పులు, బహిర్భూమికి వెళ్ళడానికి తెచ్చుకున్న వాటర్ బాటిల్, మృతురాలి బట్టలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కేసును సవాలుగా తీసుకొని అన్ని కోణాల్లోనూ విచారణ చేస్తున్నామన్నారు. 5 ప్రత్యేక పోలీసు బృందాలతో కేసు దర్యాప్తు చేస్తున్నామని, అనుమానితులను విచారించి త్వరలోనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తామన్నారు. జిల్లా ఎస్పీ తో బాపట్ల డిఎస్పి సిహెచ్.మురళీకృష్ణ, చీరాల డిఎస్పి బి.ప్రసాద్, చీరాల రూరల్, చీరాల టూ టౌన్, బాపట్ల రూరల్ సిఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# విజయవంతంగా పదవ అంతర్జాతీయ యోగా డే



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 21 : పదవ అంతర్జాతీయ యోగా డే పండుగ ఎకో హౌస్ ప్రాంగణమునందు శుక్రవారం ఉదయం 6 గంటల నుండి ప్రారంభమై ఎనిమిది గంటల వరకు జరిగినది. ఈ కార్యక్రమం బాపట్ల జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినది సంస్థ అధ్యక్షులు కళ్ళం హరినాధ రెడ్డి మాట్లాడుతూ యోగ విద్యను అభ్యసించిన యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. బాపట్ల పట్టణము నందు 2025, 2026 సంవత్సరము నందు జాతీయ యోగాసన ఛాంపియన్షిప్ నిర్వహించుటకు ప్రయత్నం చేస్తామని సంస్థ అధ్యక్షులు కళ్ళం హరినాధ రెడ్డి తెలియజేసినారు. సంస్థ ప్రధాన కార్యదర్శి అల్లాడి రవికుమార్ మాట్లాడుతూ యోగ డే 2015 సంవత్సరం నందు ప్రప్రదంగా ప్రారంభమైనది యోగ డే పండుగ క్రెడిట్ ప్రధాని నరేంద్ర మోడీ గారికి దక్కుతుంది వారు చూపించిన చొరవతో ఐక్యరాజ్యసమితి యోగ డే ను ఆమోదించడం జరిగినది ప్రతి ఒక్కరూ రోజు ఒక గంట పాటు యోగ సాధన చేస్తే చక్కని ఆరోగ్యం పొందగలరు యోగాను జీవితంలో భాగంగా చేసుకోండి అన్నారు. సంస్థ నెంబర్ కత్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగ సాధన విద్యార్థిని విద్యార్థులకు చక్కని ఉపయోగం ఉంటుంది వారికి జ్ఞాపకశక్తి పెరుగుతుంది చక్కని ఆలోచన విధానం మెరుగుపడుతుంది చదువులో ఉన్నత స్థితికి వెళ్లడానికి యోగ సాధన ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు ఈ కార్యక్రమం నందు ఆయుర్వేద హాస్పిటల్ పేరలి డాక్టర్ సిద్ధార్థ మహారాజ్ గారు గౌరవ అతిథిగా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ యోగ సాధన ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుంది ఆయుర్వేదిక్ మందులతో పాటు యోగ సాధన చేసి సాధన చేస్తే ఉత్తమ ఫలితాలు పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమం నందు యోగివేమన హఠయోగ సాధన మందిర్ సంస్థ విద్యార్థినీ విద్యార్థులు బాపట్ల మున్సిపల్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు మొత్తం 70 మంది పాల్గొని ఆసనములు ప్రాణాయామము ధ్యానము మరియు సూర్య నమస్కారములు సామూహికంగా చేయడం జరిగినది చివరగా యోగ పోటీలు నిర్వహించి వివిధ విభాగాలలో బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పిరమిడ్ సభ్యులు కేశవరావు ఎకో హౌస్ సిబ్బంది మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

## ప్రముఖ మైనార్టీ నాయకుడు మన్సూర్ అలీ ఖాన్



రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్ 21 : ఆంధ్రప్రదేశ్ లో స్వచ్ఛమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడటానికి ఎన్ డి ఏ కూటమి ఏర్పాటు చేయుటకు ప్రధాన పాత్ర పోషించిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు ప్రముఖ నాయకుడు, ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ఒక్కడే అని ప్రజలు గమనించి బాబుని ప్రజలు నీరాజనాలతో ముఖ్యమంత్రిగా ఓటు ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకు న్నారన్నారు. ప్రపంచంలోనే తెలుగు వారందరికీ ఆశలు చిగురించా యి. అదేవిధంగా దేశ సమగ్రత సమైక్యతను కాపాడాలంటే ఎన్డీఏ కూటమి ఒక్కటే అని ప్రజలు నమ్మి ఎన్డిఏ కూటమికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారన్నారు. మెగాస్టార్ అభిమానులకు, రాష్ట్ర ప్రజలందరికీ నా అభి నందనలు. రాయచోటి నియో జకవర్గం లో విజయాన్ని సాధించి న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా , మంత్రిగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన శుభ సంద ర్భంలో ఆడిటర్ మన్సూర్, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏరువాక పౌర్ణమిని జయప్రదం చేయాలి



రాయల్ జర్నలిజం (రామాపురం) జూన్ 21 : మండలంలో మాధవరం గ్రామం దగ్గర ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏరువాక శుభ సందర్భంగా రైతులను కలిసి మాధవరం గ్రామంలో రైతులను కలిసి అక్కడ ఉన్నటువంటి రైతులను కలిసి రైతుల నాగలి మడకను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా నాగలికి పూజ పునస్కారాలు చేసి ఒక రైతుకు కూడా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంలో ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రైతుల గురించి ప్రసంగించుతూ ఏరువాక పౌర్ణమి నది రైతులందరికీ కూడా ఒక పండగ లాంటిదని ఈ ఏరువాక పౌర్ణమి దేశమంతటి కూడా ఒక పండగల చేసుకుంటారు అయితే రైతుకు చేకూరే విధంగా ప్రభుత్వాలు అధికారులు అనుకూలించడం లేదు గత ఐదు సంవత్సరాల నుంచి కూడా రైతులు పెట్టిన పంటలు చేతికి రాక గిట్టుబాటు ధర లేక సతమతమవుతున్నారు ఈ రైతులకు ఏరువాక పౌర్ణమి గురించి రైతులందరూ ఈ ఈ ఖరీఫ్ సీజన్లో ప్రతి ఒక్కరు కూడా డబ్బులు చేత ఉన్న లేకపోయినా పొలాలు పెట్టుకోవాలని ఆశతో ఈరోజు నుంచి దుక్కులు దున్నుకుంటూ ఎంతో ఆనందంగా కొనసాగిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతుల పైన దయ దక్షణ నుంచి రైతులకు తగిన విత్తనాలు కానీ మందులు కానీ మంజూరు చేయాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి పని రైతులకు అనుసంధానం చేయాలని రైతులు చేసుకున్నటువంటి బాకీ రుణాలు మాఫీ చేయాలని మరి ఇదేవిధంగా వారికి మళ్ళీ రుణం మంజూరు చేసి రైతులు నష్టపోకుండా కాపాడాలని మేము రైతు సంఘం ఈ శుభసందర్భమైన రోజు ప్రభుత్వాలకు కానీ అధికారుల కానీ ఒకే ఒక విన్నపం తెలియజేస్తున్నాం రైతులందరినీ చల్లగా చూడాలని ప్రభుత్వాలకు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ముడి రఘుపతి నాయుడు వెంకటరమణ నాయుడు రామ్మోహన్ శివరాం కాశినేని సురేంద్ర నాయుడు ఏ రైతు సంఘం మండల నాయకుడు లక్ష్మి శేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం ఎంతో పదిలం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 21 : యోగాతో మీ ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. మానసిక ఒత్తిడి నుంచి బయటపడటానికి యోగానే సులువైన మార్గమని జిల్లా రెవిన్యూ అధికారి అన్నారు. శరీర దారుఢ్యం మెరుగుతుందన్నారు. మంచి ఆరోగ్యం, ప్రశాంతత కొరకు యోగాని అనుసరించాలని ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతిరోజు యోగ చేయడం అలవాటుగా మార్చుకోవాలని ఆయన సూచించారు. యోగాతో రోగాలు నయమవుతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ తెలిపారు. ప్రతిరోజు 45 నిమిషాలు యోగ చేస్తే ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ఒత్తిడి నుంచి విముక్తి పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి సురేష్, అటవీశాఖ అధికారి బీమయ్య, డి ఐ పి ఆర్ ఓ సహాయ సంచాలకురాలు కె.సుభాషిణి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని రాజదిబోరా, ఉద్యానవన శాఖ ఏడి జెన్నమ్మ, ఆయుష్ శాఖ వైద్యాధికారి డాక్టర్ బాలప్రభావతి, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగా ద్వారా శారీరక పుష్టి మెరుగు పడుతుంది



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 21 : స్థానిక బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేస్తే శరీరానికి, మనసుకి చాలా మంచిది. ఇది శరీరాన్ని బలంగా చేయడమే కాకుండా చాలా సమస్యల్ని దూరం చేస్తుంది. యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అన్నారు. శ్రీ రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో ప్రిసెప్టర్ మానం మల్లేశ్వరి మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ ఐ. హరిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కే. కృష్ణకుమారి, జి. కళ్యాణి, ఎన్సిసి అధికారిణి కెప్టెన్ ఓ.శ్రీదేవి, కళాశాల పిడి, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్.సి.సి క్యాడెట్లు మొదలైన వారు పాల్గొన్నారు.

# అన్నిదానాలకెల్లా అన్నదానం ఎంతో గొప్పది

భీమవరం,: అన్నిదానాలకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు అన్నారు. జనసేన నాయకులు యాసా అనిల్ రత్నకుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి మిత్ర బృందం చల్లా రాము, కొప్పినిడి బాబీ ఆధ్వర్యంలో స్వామి యోగేశ్వరానంద గిరి ఆశ్రమంలోని 60 మంది వృద్ధులకు భోజనాలు అందించారు. రమేష్ నాయుడు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు స్నేహితులు బంధువుల మధ్య జరువుకోవడం సహజమని, ఇటువంటి వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకుని వారికీ భోజ నాలు అందించడం గొప్ప విశేషమని అన్నారు.

# యువతిపై అఘాయిత్యం ఎంతో విచారకరం



రాయల్ జర్నలిజం (బాపట్ల ) జూన్ 21 : ఈపూరు పాలెం లో సుచరిత అనే యువతి దారుణ హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బాపట్ల శాసనసభ్యులు వేగేసన నరేంద్ర వర్మ అన్నారు. జరిగిన సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి హెూం మంత్రి వంగలపూడి అనిత ద్వారా 10 లక్షల రూపాయలు సాయాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. 48 గంటల్లో ఈ ఘటనకు కారకులైన వారిని పట్టుకునేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇటువంటి అమానుష సంఘటన జరగటం విచారకరమన్నారు. జిల్లాలోని రామాపురం బీచ్ లో ముగ్గురు యువకులు మృత్యువాత పడటం మరో దురదృష్టకరమైన సంఘటనగా నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు నరేంద్ర వర్మ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సముద్ర తీర ప్రాంతాల్లో ఇటువంటి సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి భద్రత ఏర్పాట్లు చేపట్టడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నరేంద్ర వర్మ అన్నారు. జిల్లాలో ఈరోజు జరిగిన రెండు విషాదకర సంఘటనలు తనను కలచి వేశాయని నరేంద్ర వర్మ అన్నారు.

# రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 21 : రామసముద్రం మండల కేంద్రంలోని అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల రామ సముద్రం యన్ యస్ యస్ ఆధ్వర్యంలో విద్యార్థుల చేత యోగా సనాలు దాని ప్రాముఖ్యతను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులతో మాట్లాడుతూ మన భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ "యోగా దినోత్సవం" కోసం చొరవ తీసుకున్నారు. మరియు సంబంధిత తీర్మానానికి విస్తృత ప్రపంచ మద్దతు లభించింది. 177 దేశాలు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో సహ-స్పాన్సర్ చేశాయి. అది ఏకగ్రీవంగా ఆమోదించింది. తదనంతరం, న్యూయార్క్, పారిస్, బీజింగ్, బ్యాంకాక్, కౌలాలంపూర్, సియోల్ మరియు న్యూ ఢిల్లీతో సహా ప్రపంచవ్యాప్తంగా జూన్ 21, 2015న మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా జరుపుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యన్. యస్. యస్ అధికారి సత్యనారాయణ స్వామి అధ్యాపకులు రవి, శివ, రంజీవి, భవాని, లక్ష్మి, వేదవతి, దశరథ్రారామిరెడ్డి, దీప్తి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జూన్ 21 : స్థానిక పి.వి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా సూర్యనమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం విద్యార్థులు, ఉపాధ్యాయులు చేయటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం. సావిత్రి మాట్లాడుతూ "యోగా వల్ల శారీరక ఆరోగ్యమే కాక, మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందని, ప్రతి రోజూ యోగా సాధన విద్యార్థులు చేయటం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఫిజికల్ ఎడ్యుకేటర్ ఉషారాణి మాట్లాడుతూ యోగా వల్ల విద్యార్థుల లో మానసిక ఉల్లాసం కలగటమే కాక ఏకాగ్రత పెరిగి, చదువులో బాగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎన్.సి.సి. క్యాడెట్స్, స్కౌట్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సమితా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ కాలేజీలో ప్రపంచ యోగ డే

కొత్తపేట రావులపాలెం జూన్ 21.రాయల్ జర్నలిజం :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లారావులపాలెం గ్రామంలోని శ్రీ సమితా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ కాలేజీలో విద్యార్థులు మరియు సిబ్బంది యోగా డే జరుపుకున్నారు. కాలేజీ మైదానంలో యోగా శిక్షకులు ఆసనాలు మరియు శ్వాసాయామాలు నేర్పించారు. విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ యోగా ప్రాముఖ్యత గురించి చెప్పారు. యోగా ఆరోగ్యానికి మంచిది, అని అన్నారు. డైరెక్టర్ దినేష్ మాట్లాడారు. యోగా శరీరానికి మరియు మనసుకు మంచిది, అని చెప్పారు. లెక్చరర్లు మాట్లాడి, యోగాను ప్రతిరోజూ చేయమని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కాలేజీ ప్రయత్నాన్ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని చెప్పారు. కాలేజీ ప్రతి సంవత్సరం




యోగా డే జరపాలని అనుకుంటోంది అని యోగా డే విజయవంతంగా అందరిని ఒకచోట చేర్చింది. కాలేజీ భవిష్యత్తులో కూడా యోగాను ప్రోత్సహించాలని ఆశిస్తోంది అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం



రాయల్ జర్నలిజం ( చీరాల ) జూన్ 21 : ఈపురుపాలెంలో యువతిపై అత్యాచారం, హత్య ఘటన జరగడం చాలా దురదృష్టకరమని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. చీరాల మండలం ఈపూరుపాలెం గ్రామంలో రాష్ట్ర హెూం మంత్రి అనిత శుక్రవారం పర్యటించారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, చీరాల శాసనసభ్యులు కొండయ్య, మంత్రి కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. తదుపరి హత్యకు గురైన యువతి మృతదేహాన్ని పరిశీలించి, బాధిత కుటుంబీకులను ఓదార్చారు. దుర్ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్లకు చేరుకుని కలెక్టరేట్ ను ఆమె పరిశీలించారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియాను చెక్కు రూపంలో శాసనసభ్యులకు మంత్రి అందజేశారు. తక్షణమే బాధితులకు అందివ్వాలని ఆమె కోరారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అనిత చెప్పారు. దుర్ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని ఆదేశించినట్లు ఆమె చెప్పారు. మహిళపై ఎలాంటి దాడి జరగడం చాలా బాధాకరమన్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించామని, యువతిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను 48 గంటల్లో పట్టుకుంటామని మంత్రి చెప్పారు. 5 ప్రత్యేక టీములను నియమించామన్నారు. నిందితులు గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకోవడంతోనే ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడ్డారని అంశంపై విచారణ చేస్తున్నామన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికడతామని స్పష్టం చేశారు. తక్షణమే నార్కోటిక్ సెల్ ఏర్పాటు చేస్తామన్నారు. సంఘటన పూర్వపరాలపై జిల్లా కలెక్టర్, ఐజి, ఎస్పీలతో మాట్లాడామన్నారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. చీరాల సమీపంలోని సముద్ర తీరంలో యువకుల గల్లంతు బాధాకరమని, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రి వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవోలు, తదితరులు ఉన్నారు.

# ప్రమాణస్వీకారాన్ని వీక్షించేందుకు భారీ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు

రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 21 : రాష్ట్ర భవిష్యత్తు కు గ్యారెంటీ చంద్రబాబు నాయుడు అని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడు పేర్కొన్నారు. పరిపాలనా దక్షత కలిగి చంద్రబాబు నాయుడు పరిశ్రమ లు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి చెందేలా ప్రణాళికలు చేయగల ఆర్థిక దిట్ట చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. మదనపల్లె నియోజకవర్గంలో గత 15 ఏ ళ్లుగా టిడిపి ఎమ్మెల్యే లేకపోవడంతో అభివృద్ధి కుంటు పడిందని షాజహాన్ బాష గెలుపుతో మదనపల్లె జిల్లా కేంద్రం కావడంతో పాటు అభివృద్ధి పరువులు తీస్తుందని విజయ్ కుమార్ గౌడు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో శుక్రవారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రం లో ఎల్ ఈ డి స్క్రీన్ ఏర్పాటు చేసి అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం చూసేలా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టపాకాయలు పేల్చి, స్వీట్ లు పంచి సంబరాలు



జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడు, అల్తాఫ్, మొహమ్మద్, జావీద్, నడింపల్లె రమేష్, ఎల్. శివ, సీనప్ప, వా లెప్పు, మేస్త్రి రామచంద్రప్ప, చిన్నోడు, చినస్వామి, మాజీ సర్పంచి రెడ్డిశేకర్, అశోక్ కుమార్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖలు సమర్థవంతంగా పనిచేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ఆయా సంక్షేమ శాఖల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించగలిగి సమర్థవంతంగా అడుగులు వేస్తే సంక్షేమం సార్థకమవుతుందని జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ, మహిళ శిశు సంక్షేమం మరియు సంక్షేమ శాఖల కార్పొరేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ సంక్షేమ శాఖలలో ఏమేమి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు, అందులో భౌతిక, ఆర్థిక లక్ష్యం, సాధించిన ప్రగతి, జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు ఎన్ని, వాటిలో గల విద్యార్థుల సంఖ్య, హాస్టల్లోని సౌకర్యాలు, మెనూ, స్కాలర్షిప్స్, స్టడీ సర్కిల్స్, కమ్యూనిటీ హాల్స్ అంశాలు, అలాగే మహిళా శిశు సంక్షేమ శాఖలో జిల్లాలో ఎన్ని ప్రాజెక్టులు, క్లస్టర్లు ఉన్నాయి, ఏయే పథకాలు అమలు చేస్తున్నారు, మహిళలు, పిల్లలకు అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు, వన్ స్టాప్ సెంటర్, దిశా, చైల్డ్ ప్రొటెక్షన్, ఆర్ఫన్ హెూమ్స్, వికలాంగ శాఖ ద్వారా అమలుపరుస్తున్న పథకాలు, కార్పొరేషన్ల ద్వారా అమలు చేస్తున్న పథకాలు తదితరాలలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ, మహిళా శిశు సంక్షేమం శాఖల పరిధిలో ఎవరైతే ఉన్నారో వారికి సంబంధించిన అవసరాలు, ఎలాంటి సదుపాయాలు అవసరమో జిల్లా అధికారులకు తప్పనిసరిగా తెలిసి ఉండాలి. పిల్లలు కానీ మహిళలు కానీ సంక్షేమ శాఖల లక్షిత వర్గాల అవసరాలను గుర్తించాలి. ఏవైతే ప్రభుత్వ పథకాలు ఉన్నాయో వాటిని మరింత మెరుగ్గా పారదర్శకంగా ప్రజలకు అందజేయాలి. సహజంగా ప్రజల జీవితాన్ని మెరుగుపరచడానికే మనమందరం ప్రయత్నిస్తున్నాం. వారి అవసరాలు గుర్తించి ఆ దిశగా సమర్థవంతంగా అడుగులు వేస్తే సంక్షేమం సార్థకం అవుతుంది. ఎవరెవరికి ఎలాంటి అవసరాలు ఉన్నాయో గుర్తించడానికి వివిధ మార్గాలలో మూలాలను గుర్తించాలి. జిల్లాలో ఎక్కడ ఏం జరుగుతోంది, ఎక్కడ వలసలు ఎక్కువగా ఉన్నాయి, మహిళల సమస్యలు ఏమిటి, రాయచోటి రాజంపేట మదనపల్లి డివిజన్ ప్రాంతాలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి, ఏ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయి, ఎక్కడ ఏ ప్రాంతంలో ఎక్కువ పని చేస్తున్నవారు ఉంటారు, ఆ ప్రాంతంలో వారి అవసరాలు ఏమిటి సమస్య ఏంటి అన్నవి గుర్తించగలగాలి. ఉదాహరణకు ఎక్కడైనా ఒకచోట కమ్యూనిటీ హాల్ అవసరం ఉంటే... నిబంధనల మేరకు ప్రభుత్వ పరంగా చేయలేకపోతే సామాజిక బాధ్యత కింద చేయవచ్చు. ఇందుకు ముందుగా అవసరాలను గుర్తిస్తే వాటికి తగినట్టుగా ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు ఏమేం ఉన్నాయి, ఏ విధంగా వీటిని సమన్వయం చేసి ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించవచ్చునని ఆలోచన చేయాలన్నారు. మూస ధోరణిలో కాకుండా ఆచరణాత్మక దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలలో ఎవరైనా జీవనోపాధి గురించి చూస్తుంటే ప్రభుత్వమే అని కాకుండా దాతలు లేదా ఇతరత్రా కూడా ముందుకు వచ్చిన వారిని సమన్వయం చేసుకొని ఒక యూనిట్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయి. అలాగే ఎక్కడైనా హాస్టల్లో కనీస సౌకర్యాలు లేనప్పుడు అందుబాటులో ఉన్న నిధులను ఉపయోగించి చేయాలి. లేదా స్థానికంగా ఎవరైనా దాతలను ప్రోత్సహించి వసతులు కల్పించవచ్చు. ఇక్కడ ప్రభుత్వం చేసిందా ప్రభుత్వేతర సంస్థలు, వ్యక్తులు చేశారా అన్నదానికంటే ప్రజలకు అవసరమైన వాటిని చేయగలిగామా లేదా అన్నది ముఖ్యం. చెయ్యడానికి ఏం లేదు కదా ఎందుకు తెలుసుకోవాలని అభిప్రాయం ఉండరాదని... మూస ధోరణి ఆలోచనలను మార్చుకొని అవసరమైన వారికి సహాయం అందించగలిగేలా చర్యలు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బేటి బచావో - బేటి పడావో" ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.

# కోరిన కోర్కెలు తీర్చే తల్లి దుర్గమ్మ



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 21 : రామసముద్రం మండల కేంద్రంలోని దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మ వారికి అభిషేకాలు నిర్వహించే విశేష పూల అలంకరణ చేశారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి మహా మంగళహారతి ఇచ్చారు. తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం కావడంతో మహిళలు ఉపవాసంతో అమ్మవారికి పొంగళ్ళు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు మండల పర్యటన



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 21 : రామసముద్రం మండలంలో శుక్రవారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు మద్దిలేటి, సహాయ పథక సంచాలకులు నందకుమార్ రెడ్డి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మాలే నత్తం గ్రామపంచాయతీ నందు భాస్కర్ రెడ్డి పొలం నందు పారంపాండు పనిని సందర్శించారు. మరియు నారి గానిపల్లి పంచాయతీ నందు శ్రీనివాసులు రెడ్డి, మరియు నరేష్ కుమార్ రెడ్డి ఇద్దరి మామిడి తోటలలో మామిడి మొక్కలకు రింగ్ ట్రెంచెస్ పనులు సందర్శించి పనిచేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడటం ఈ కార్యక్రమంలో ఏపీవో గౌరీశంకర్, చిన్నప్ప, ఉపాధి సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) జూన్ 21 : యోగా దినోత్సవం సందర్భంగా లక్కిరెడ్డిపల్లిలోని బాలికలు ఉన్నత పాఠశాల యందు యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఏపీ యుఎస్ )అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్షులు ఎం నరసింహులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది భారతీయ పురాతనమైన మహర్షులు అందించిన కళ అని ప్రపంచవ్యాప్తంగా భారతీయులందరికీ గుర్తింపునిచ్చిన అంశమని ప్రపంచ ఆరోగ్య సంస్థ యోగాను ఇంటర్నేషనల్ యోగ డే గా జూన్ 21 న ప్రకటించడం భారతీయులందరికీ గర్వకారణమని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జగన్మోహిని మాట్లాడుతూ పిల్లలందరూ మన నిత్యజీవితంలో యోగాను భాగస్వాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీ యుఎస్ జిల్లా మీడియా ఇన్చార్జ్ కే వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ములకలచెరువులో ఏరువాక పున్నమి సంబరాలు

## సిపిఐ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్న రైతులు




రాయల్ జర్నలిజం ( ములకలచెరువు ) జూన్ 21 : తమ్మలపల్లి నియోజకవర్గమందు ఏరువాక పున్నం సందర్భంగా రైతు సమ్మేళనం జరుపుకోవడం జరిగినది దేశానికి ఇన్నుముక లాంటి రైతన్న దేశానికి అన్నం పెట్టే ఎటువంటి రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని రైతు సంఘం దేశవ్యాప్తంగా రైతు సమ్మేళనం ఈరోజు జరుపుకోవడం జరిగినది ప్రభుత్వాలు రైతుకు కావలసిన ఎరువులు విత్తనాలు అభి సబ్సిడీతో రైతును గిట్టుబాటు ధరలు కల్పించి వ్యవసాయాన్ని వ్యవసాయాన్ని ప్రోత్సహించి రైతాంగానికి కావలసిన సదుపాయాలు కలిపించి ఆహార ఉత్పత్తికి ధాన్యము రైతు పండించే విధంగా రైతును ప్రోత్సహించాలి ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ రైతుల తలరాతలు మారలేదు రైతులు అప్పుల బాధలతో కుటిమిటి ఆడుతూ జీవన విధానాలను కొనసాగిస్తున్నారు అప్పుల బాధ నుండి రైతులను ఆదుకొని వ్యవసాయానికి సహకరించేటువంటి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని రైతు సంఘం అధ్యక్షులు అంజన్నప్ప సిపిఐ ములకలచెరువు మండల సమితి సోమశేఖర్ జయకర్ చంద్ర రెడ్డప్ప సుబ్బన్న శివప్ప ఉత్తన్న వేమన రైతు శంకరప్ప రామప్ప నరసింహులు భాస్కర్ పాల్గొనడం జరిగినది.

# జగన్ ఆస్తుల కేసులో తెలంగాణ సీబీఐ కోర్టు సంచలన నిర్ణయం



అమరావతి : మాజీ సీఎం జగన్ ఆస్తుల కేసులో తెలంగాణ సీబీఐ కోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఈ కేసులో ఛార్జిషీట్లు, డిశ్చార్జి పిటిషన్లు దాఖలు అయిన సంగతి తెలిసిందే.అయితే వీటిపై మళ్లీ విచారణ చేపట్టాలని సీబీఐ కోర్టు నిర్ణయం తీసుకుంది. శుక్రవారం నుంచి డిశ్చార్జి పిటిషన్లపై విచారణ జరిపేందుకు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీబీఐ, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ నమోదు చేసిన కేసుల్లో వైఎస్ జగన్ సహా 130 పిటిషన్లపై పది సంవత్సరాలుగా విచారణ కొనసాగుతోంది. అయితే ఈ కేసును విచారిస్తున్న సీబీఐ కోర్టు గత జడ్జి కావడంతో విచారణ మళ్లీ మొదటికొచ్చింది. ఈ మేరకు శుక్రవారం నుంచి డిశ్చార్జి పిటిషన్లపై సీబీఐ కోర్టు విచారణ చేపట్టనుంది. కాగా ఈ కేసుల్లో గత 10 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉండటంతో జగన్ విచారణకు హాజరుకాలేదు. కొన్ని మినహాయింపులతో విచారణ సాగింది. కానీ ఇప్పుడు వైఎస్ జగన్ అధికారాన్ని కోల్పోవడంతో సీబీఐ విచారణకు ప్రతి శుక్రవారం హాజరుకావాల్సి ఉంటుంది. సీబీఐ కూడా కోర్టును ఇదే కోరే అవకాశం ఉంది.

# కావాలని ఎవర్నీ అవమానించలేదు: ప్రవీణ్‌ప్రకాష్ పశ్చాత్తాపం



అమరావతి: వైకాపా ప్రభుత్వంలో అధికార పక్షంతో అంటకాగినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న సీనియర్ ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం వ్యక్తంచేశారు. పాఠశాల విద్యాశాఖలో తాను కావాలని ఎవర్నీ అవమానించలేదని, ఎవరికైనా అలా అనిపిస్తే వారికి చేతులు జోడించి ప్రార్థిస్తున్నానని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి స్థానం నుంచి ప్రభుత్వం ఆయనను బదిలీ చేసింది. సచివాలయంలో గురువారం కొత్త కార్యదర్శి కోన శశిధర్‌కు బాధ్యతలు అప్పగించిన అనంతరం ప్రవీణ్ ప్రకాష్ ఓ వీడియోను విడుదల చేశారు. 'గత ఏడాదిన్నరలో ఎన్నో నేర్చుకున్నాను. విద్యాశాఖ పురోగతి కోసమే కృషి చేశాను. నేను తనిఖీలతో ఉపాధ్యాయులు, సిబ్బందిని అవమానించానంటూ సామాజిక మాధ్యమాల్లో ఎన్నో వచ్చాయి. అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకే మాట్లాడాను. ఎవర్ని అవమానించేందుకు అలా చేయలేదు. ఎవరైనా అలా భావిస్తే చేతులు జోడించి, ప్రార్థిస్తున్నాను. దయచేసి వాటిని మనసులో ఉంచుకోకండి. మరో మనిషిని అవమానించే గుణం నాకు లేదు' అని తెలిపారు.

# ఎన్టీఏను రద్దు చేయాలి

న్యూఢిల్లీ : నీట్–యూజీ, యూజీసీ నెట్ పరీక్షల్లో అక్రమాలు జరిగిన నేపథ్యంలో బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. అవకతవకలపై దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు రోడ్డెక్కాయి. ఢిల్లీ సహా వివిధ రాష్ట్రాల్లో ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం ప్రదర్శించారు. గురువారం నాడిక్కడ జేఎన్యూఎస్ యూతో పాటు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డీఎస్ఎఫ్, క్రైటటవైఎస్, ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘాలు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ (శాస్త్రి భవన్) కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగాయి. ఢిల్లీ పోలీసులు విద్యార్థులపై దాడికి దిగారు. విద్యార్థినులనూ మగ పోలీసులు కొట్టారు. అనంతరం విద్యార్థులను అరెస్టు చేసి ఢిల్లీలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. పోలీసుల దౌర్జన్యాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. యూజీసీ నెట్, నీట్, సెంట్రల్ యూనివర్సిటీస్ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూసెట్) నిర్వహణలో పేపర్ లీక్లు, స్కామ్లతో సహా ఎన్టీఏ చుట్టూ ఉన్న వివాదాల నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు అర్హత లేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూక్ బిశ్వాస్ డిమాండ్ చేశారు. పరీక్షల మాల్ ప్రాక్టీస్కు కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ నివాసం ఎదుట ఆందోళన చేస్తున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్లోని లక్నో సర్వకళాశాల ఎదుట నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలపై పోలీసులు దారుణంగా దాడి చేశారు. యూపీతో పాటు బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, కేరళ, త్రిపుర



తదితర రాష్ట్రాల్లోనూ విద్యార్థులు ఆందోళనకు దిగారు.

విద్యా ప్రమాణాలను కాపాడుకోవాలి– సీతారాం ఏచూరి

మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దేశ భవిష్యత్తును నాశనం చేయ కుండా, విద్యా ప్రమాణాలను కాపాడుకోవడానికి విద్యార్థులు చేసే పోరాటాలకు సంఘీభావం తెలుపుతున్నట్లు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రకటించారు. ఎన్టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఇటీవలి నీట్, నెట్ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు కేంద్రం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల అనుసరించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ఉన్న అడ్మిషన్ విధానాలను కేంద్రీకృత ప్రవేశ పరీక్షలతో భర్తీ చేసే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. తద్వారా దేశంలో ప్రవేశ పరీక్షల మాఫియాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

# అమ్మకానికి రూ.475 కోట్ల విశాఖ ఉక్కు ఆస్తులు!



విశాఖపట్నం: విశాఖ ఉక్కు ఆస్తుల అమ్మకానికి మరోసారి రంగం సిద్ధమైంది. ఇప్పటికే విశాఖలోని విలువైన 25 ఎకరాల స్థలాలను ప్లాట్లుగా మార్చి అమ్మకానికి పెట్టిన విషయం విదితమే. తాజాగా ఆర్ఐఎన్ఎల్‌కు ఇతర రాష్ట్రాల్లో ఉన్న కార్యాలయ భవనాలు, యార్డు స్థలాలు అమ్మేందుకు అడుగులు పడుతున్నాయి. ఈ ఆస్తుల విలువ ప్రస్తుత మార్కెట్‌లో సుమారు రూ.475 కోట్లు ఉంటుందని అమ్ముకునేందుకు అనుమతులివ్వాలంటూ కేంద్ర మంత్రిత్వశాఖ ముందు ప్రతిపాదన ఇప్పటికే పెట్టినట్లు తెలుస్తోంది. విశాఖ ఉక్కు ఆస్తులను ఒక్కొక్కటిగా అమ్మకానికి పెట్టడంపై కార్మిక సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అమ్మకానికి పెట్టిన స్థలాలు ఇవే

స్టీలు ప్లాంటుకు చెందిన మొత్తం 11 ఆస్తులను అమ్మేందుకు మరోసారి రంగం సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం పక్కన సుమారు ఎకరం స్థలంలో ఉన్న ఉక్కు గెస్ట్‌హౌస్, మార్కెటింగ్ కార్యాలయ భవనం, ముంబయి, దిల్లీ, బెంగళూరులోని కార్యాలయ భవనాలు, ప్లాట్లను కలిపి రూ.50 కోట్లకు అమ్మేందుకు సిద్ధమయ్యారు. వీటితోపాటు హైదరాబాద్‌లోని స్టాకు యార్డు స్థలం 22 ఎకరాలు, చెన్నైలోని యార్డుకు చెందిన 13.20 ఎకరాలు కలిపి మొత్తం రూ.475 కోట్లకు అమ్మాలని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) నిర్ణయించింది.. కేంద్ర మంత్రిత్వశాఖ నుంచి అనుమతి రాగానే ఆస్తులను విక్రయానికి పెట్టి.. ప్రభుత్వరంగ సంస్థలు ఆసక్తి చూపాలంటూ లేఖ విడుదల చేయడమే తరువాయని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.

విశాఖ ఉక్కు వ్యాపారం ఎలా సాగుతుంది?

చెన్నై యార్డును ఇటీవల పరిశీలించడానికి కేంద్ర మంత్రిత్వశాఖ నుంచి ఓ అధికారి వెళితే, అదే రోజు అదానీ సంస్థ ప్రతినిధి అక్కడికి వెళ్లి సంయుక్తంగా పరిశీలించినట్లు సమాచారం. చెన్నై, హైదరాబాద్‌లో అమ్మకానికి పెడుతున్న యార్డుల స్థలాల పక్కనే..విశాఖ ఉక్కుకు పోటీగా ఉన్న జిందాల్, టాటా, సెయిల్ సంస్థలకు యార్డులు ఉన్నాయి. ఇలాంటి చోట యార్డులు మూసివేస్తే వ్యాపారం ఎలా సాగుతుందని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. సొంత యార్డులో ఉత్పత్తులు పెట్టి హ్యాండ్లింగ్ చేయడానికి టన్నుకు రూ.35 వరకు ఖర్చవుతుంది. అదే బయట యార్డుల్లో ఉత్పత్తులు ఉంచి కన్సైన్‌మెంట్ ఏజెన్సీని (సీఏ) నియమిస్తే..టన్నుకు రూ.700–800 వరకూ ఇవ్వాల్సి వస్తుంది. ఇది ఏ విధంగా విశాఖ స్టీలు ప్లాంటుకు లాభమని కార్మిక సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో విశాఖ ఉక్కు ప్రస్తుత వ్యాపారం 40% వరకు ఉంటుంది. ఈ ఫ్యాక్టరీకి రోజుకు రూ.34 కోట్ల టర్నోవర్ ఉంటే, అందులో రూ.12.50 కోట్ల విలువగల ఉత్పత్తిని ఈ మూడు రాష్ట్రాల్లో విక్రయిస్తున్నారు. అలాంటి చోట యార్డు భూములను అమ్మడంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

ఈ అమ్మకాలపై స్టే లేదా?

స్టీలు ప్లాంటు ఆస్తులను అమ్మకానికి పెట్టకూడదంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించగా స్టే ఇచ్చారు. స్టే అమలులో ఉన్నప్పుడు, మరోసారి విశాఖ ఉక్కు ఆస్తులను అమ్మేందుకు దస్త్రాలు ఎలా కదుపుతారని కార్మిక, ఉద్యోగ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. రెండో దఫాగా ఈ ఆస్తులను అమ్మకానికి పెట్టేందుకు అనుమతుల కోసం బోర్డుకు ప్రతిపాదించారని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో కన్వీనర్ అయోధ్యరామ్ తెలిపారు. ఇలాంటి వ్యవహారాలు పక్కనపెట్టి ఉక్కు ఫ్యాక్టరీని ఆదుకునే విషయంపై దృష్టిపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# నీట్‌పై కమిటీ

న్యూఢిల్లీ : నీట్ పరీక్షలలో చెదురుమదురు అక్రమాల ఘటనల ప్రభావం లక్షలాది మంది విద్యార్థులపై పడరాదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.కొన్ని నిర్ణీత ప్రాం తాల్లోనే తప్పిదాలు లేదా అక్రమాలు జరిగి ఉంటాయని, వీటిని ప్రాతిపదికగా చేసుకుని మొత్తం పరీక్షకు ఎసరు పెట్టడం భా వ్యం కాదని, కుదరదని గురువారం ఆయన ఇక్కడ తెలిపారు. పరోక్షంగా ఆయన పరీక్ష మొత్తం రద్దును తోసిపుచ్చారు. నీట్ ప రీక్షలలో అక్రమాలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని ప్ర తిపక్షాలు, విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు తలెత్తుతు న్న దశలో విద్యామంత్రి స్పందించారు. లక్షలాది మంది విద్యార్థులు కష్టపడి నిజాయితీతో పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు.అక్కడక్కడ జరిగిన తప్పిదాలకు అత్యధిక సంఖ్యలో ఉన్న విద్యార్థులకు చేటు కల్గించడం భావ్యమా అని ప్రశ్నించారు. కేంద్ర విద్యామంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత ప్రధాన్ నీట్ వ్యవహారంపై ప్రత్యేకంగా మీడియా సమావేశం పెట్టి స్పందించడం ఇదే తొలిసారి. పరీక్షల నిర్వహణ సంస్థ ఎన్‌టిఎ పనితీరుపై ఉన్నత స్థాయి కమిటీ ఆరా తీస్తుందని ఓ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఈ ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు గురించి త్వరలోనే ప్రకటన వెలువరిస్తామని చెప్పారు. టెస్టింగ్ ఏజెన్సీ పనితీరు సమీక్ష, నిర్వహణ మెరుగుదలకు ఈ కమిటీ రంగంలోకి దిగుతుందని మంత్రి తెలిపారు. విద్యార్థుల పరీక్షల నిర్వహణ , దీనిపై వాదోపవాదాల అంశం అత్యంత సున్నితమైన విషయం, ప్రతిపక్షం ఇంతవరకూ చేసింది చాలుకానీ , ఇకనైనా ఈ వ్యవహారాన్ని రాజకీయం చేయడం మానుకోవాలని, ఇది తన అభ్యర్థన అని మంత్రి తెలిపారు. తప్పిదాలు జరిగినట్లు తేలితే ఇందుకు బాధ్యులు ఎవరైనా వదిలేది లేదని, చివరికి ఎన్‌టిఎను కూడా విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. యుజిసి నెట్ పరీక్ష రద్దు గురించి ప్రస్తావించిన మంత్రి పరీక్షా పత్రం డార్క్‌నెట్‌లో లీక్ అయిందని ,దీనిని గుర్తించి ఈ చర్య తీసుకున్నారని తెలిపారు. మన వ్యవస్థల గురించి మనకు నమ్మకం ఉండాలి. ఏమైనా లోటుపాట్లు అక్రమాలు జరిగితే ప్రభుత్వం సహించబోదన్నారు.

# ఎఫ్‌అండ్‌ఓ ట్రేడ్‌లకు అధిక పన్ను!

దిల్లీ: అధిక నష్టముప్పుతో కూడిన ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్ల (ఎఫ్ అండ్ ఓ) విభాగంలో చిన్న మదుపర్లు దూకుడుగా పాల్గొనడాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.ఇందులో భాగంగానే ఎఫ్‌అండ్‌ఓ ట్రేడ్ లావాదేవీలపై పన్ను పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ ఆంగ్ల వార్తా పత్రిక తెలిపింది. ఎఫ్‌అండ్‌ఓ విభాగాన్ని 'వ్యాపార ఆదాయం'గా కాకుండా 'స్పెక్యులేటివ్ ఆదాయం'గా పునఃవర్గీకరించే అవకాశం ఉందని పేర్కొంది.వ్యాపార ఆదాయానికి పన్ను చెల్లింపుదార్ల ఆదాయ శ్లాబ్ ఆధారంగా 5%, 20%, 30% పన్ను రేట్లు ఉంటాయి.స్పెక్యులేటివ్ ఆదాయాన్ని లాటరీ లేదా క్రిప్టో ట్రేడింగ్ కింద పరిగణించి అధిక పన్ను రేటు విధిస్తారు.స్పెక్యులేటివ్ ఆదాయం ద్వారా వచ్చిన లాభాలను ఆ కార్యకలాపాల ద్వారా వాటిల్లిన నష్టాలకు మాత్రమే మినహాయించి, చూపించుకునే వీలుంటుంది. ఇతర వ్యాపార ఆదాయాల ద్వారా వచ్చిన నష్టాలను అందులో కలిపే వీలుండదు.



**మార్కెట్ వర్గాల సూచన ఇలా**

ఎఫ్‌అండ్‌ఓ ట్రేడ్‌లో చిన్న మదుపర్లను భారీ నష్టాల నుంచి రక్షించాలంటే ఆల్గో బేస్డ్ హెడ్జ్ ఫండ్స్ నిర్వహించే హై ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్‌పై సెక్యూరిటీల లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) పెంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మార్కెట్ వర్గాలు సూచించినట్లు తెలుస్తోంది. రూ.1,000 కోట్లకు మించి ఎఫ్‌అండ్‌ఓ టర్నోవరు నిర్వహించే మదుపర్లకు అధిక ఎస్‌టీటీ విధింపునకు సిఫారసు చేశారని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ ఆంగ్ల వెబ్‌సైట్ పేర్కొంది. 'అనూహ్యంగా ఆప్షన్ల ధరలు పెరగడం, స్టాప్ లాస్‌లు ట్రిగర్ అవ్వడం వెనక, పెద్ద మొత్తంలో ఆల్గో ట్రేడ్ లావాదేవీలే కారణం అవుతున్నాయి. దీని వల్ల చిన్న మదుపర్లు భారీగా నష్టపోతున్నారు. అధిక పన్ను విధింపుతో ఎచ్ఎఫ్‌టీ సంస్థల లావాదేవీల పరిమాణం తగ్గుతుంది. తద్వారా చిన్న మదుపర్లను భారీ నష్టాల నుంచి కాపాడే వీలుంటుంద'ని మంత్రికి మార్కెట్ వర్గాలు వివరించినట్లు సమాచారం.

**ఇటీవలి హెచ్చరికలు గమనిస్తే..**

ఎఫ్‌అండ్‌ఓ ట్రేడింగ్‌లో చిన్న మదుపర్లు అధికంగా పాల్గొంటూ, తీవ్రంగా నష్టపోతున్నారని సెబీ ఛైర్మన్, ఆర్థిక మంత్రి, ఆర్‌బీఐ గవర్నర్ పలు సందర్భాల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలిక దృక్పథంతోనే ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెట్టాలని వారు సూచిస్తున్నారు.ఎఫ్‌అండ్‌ఓ ట్రేడ్‌లపై పన్ను రేట్లను పెంచనున్నట్లు వచ్చిన వార్తల ప్రభావంతో గురువారం ఎన్ఎస్ఈలో, బీఎస్ఈ షేరు 2.41% నష్టంతో రూ.2,644 వద్ద ముగిసింది.

**మౌలిక రంగానికి నిధుల కేటాయింపు కొనసాగించాలి**

రాబోయే బడ్జెట్‌లో సామాన్యులపై పన్ను భారాన్ని తగ్గించడంతో పాటు, మూలధన వ్యయాలను కొనసాగించాలని కేంద్ర ఆర్థిక మంత్రికి పరిశ్రమ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఆహార పదార్థాల ధరల నియంత్రణకు చర్యలను ప్రకటించాలనీ కోరాయి. ముందస్తు బడ్జెట్ సంప్రదింపుల్లో భాగంగా గురువారం పరిశ్రమ సంఘాల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఆర్థిక వ్యవస్థ వృద్ధి జోరు కొనసాగాలంటే మౌలిక రంగ అభివృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని వాళ్లు మంత్రికి తెలిపారు. ఉద్యోగ కల్పనలోనే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఎంఎస్ఎమ్ఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల) రంగానికి ఊతమిచ్చే ప్రతిపాదనలు బడ్జెట్లో చేయాలని ఆకాంక్షించారు. తక్కువ ఆదాయపు పన్ను శ్లాబ్ రేట్లలో ఆదాయ పరిమితి పెంపు, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం మాదిరిగా ఉద్యోగకల్పన ప్రోత్సాహక పథకాన్ని తేవడం, వ్యాపార సరళీకరణ, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిపై దృష్టి.. వంటి అంశాలను సమావేశంలో మంత్రి దృష్టికి సీఐఐ ప్రెసిడెంట్ సంజీవ్ పురి తీసుకెళ్లారు. మూలధన వ్యయాల కొనసాగింపు, పన్ను రేట్లు తగ్గింపు అంశాలపై ఫిక్కీ సూచనలు చేసింది.

**కేపిటల్ మార్కెట్లకు సహకరించాలి**

కేపిటల్ మార్కెట్ల వృద్ధికి ఊతమిచ్చేందుకు మూలధన లాభాలపై పన్నును సరళీకరించడంతో పాటు సెక్యూరిటీ లావాదేవీల పన్ను తగ్గించాలని మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆర్థిక రంగ సంస్థలు కోరాయి. పన్ను విధానాలు స్థిరంగా, దీర్ఘకాలం దృక్పథంతో ఉండాలని మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ ఎండీ అరుణ్ కోహ్లి సూచించారు. కో– లెండింగ్, సేవా రుసుములకు జీఎస్‌టీ విధింపుపై స్పష్టత ఇవ్వాలని ఎన్‌బీఎఫ్‌సీల ప్రతినిధులు కోరారు.

**ఎరువులకు జీఎస్‌టీ నుంచి మినహాయింపు!**

ఎరువులను జీఎస్‌టీ విధింపు నుంచి మినహాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 22న జరిగే జీఎస్‌టీ మండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ఎరువులపై జీఎస్‌టీ తొలగించే ప్రతిపాదనను ఇప్పటికే మంత్రుల బృందానికి, సంబంధిత కమిటీ సిఫారసు చేసినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్తల ప్రభావంతో ఎరువుల రంగ కంపెనీల షేర్లు గురువారమూ భారీ లాభాలతో ముగిశాయి. నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, ఆర్‌సీఎఫ్, చంబల్ ఫెర్టిలైజర్స్ షేర్లు 20% వరకు పెరిగాయి. దీపక్ ఫెర్టిలైజర్స్, మద్రాస్ ఫెర్టిలైజర్స్, గుజరాత్ స్టేట్ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, పారాదీప్ ఫాస్ఫేట్స్, జువారీ ఇండస్ట్రీస్, కోరమాండల్ ఇంటర్నేషనల్ షేర్లు కూడా రాణించాయి.


# పాసింజర్ విమానాలను పునఃప్రారంభించాలని కోరిన చైనా..భారత్ నిరాకరణ



న్యూఢిల్లీ : నాలుగు సంవత్సరాల తర్వాత భారత ప్రభుత్వం చైనాకు నేరుగా విమానాలను ప్రారంభించాలని చైనా స్వయంగా అభ్యర్థిస్తోంది. అయితే భారత ప్రభుత్వం కఠిన వైఖరిని ప్రదర్శిస్తోంది.చైనాకు నో చెప్పింది. జూన్ 2020లో వివాదాస్పద హిమాలయ సరిహద్దులో జరిగిన అతిపెద్ద సైనిక ఘర్షణలో 20 మంది భారతీయ సైనికులు వీరమరణం పొందారు. అప్పటి నుంచి భారత్–చైనా సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్నాయి. చైనాతో వాణిజ్య సంబంధాలను మరియు ప్రయాణాన్ని నిషేధించింది భారత్. నాలుగేళ్ల తర్వాత నేరుగా ప్రయాణీకుల విమానాలను పునఃప్రారంభించాలని చైనా భారత్‌పై ఒత్తిడి తెస్తోందని.. అయితే భారత ప్రభుత్వం చైనాకు నో చెప్పిందని అధికారులు తెలిపారు.జూన్ 2020లో, వివాదాస్పద హిమాలయ సరిహద్దులో అతిపెద్ద సైనిక ఘర్షణ జరిగిందని, ఆ తర్వాత భారత్–చైనా సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్నాయని, అక్కడ 20 మంది భారతీయ సైనికులు మరియు నలుగురు చైనా సైనికులు మరణించారని తెలిసిందే. ఘర్షణ జరిగినప్పటి నుంచి, చైనా కంపెనీలు దేశంలో పెట్టుబడులు పెట్టడంపై భారత్ నిషేధం విధించింది. వందలాది ప్రముఖ యాప్‌లను కూడా నిషేధించింది. టిక్‌టాక్ వంటి ప్రసిద్ధ యాప్‌లు ఇందులో ఉన్నాయి. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ గత వారం ఒక ప్రకటనలో రాయిటర్స్‌తో మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా ప్రత్యక్ష విమానాలను తిరిగి ప్రారంభించడానికి భారతదేశం చైనాతో అదే దిశలో పనిచేస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# నేను ఎంపీ అయ్యాను కాబట్టే బుల్డోజర్లు తెస్తారు..

న్యూఢిల్లీ : టీమిండియా మాజీ క్రికెటర్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ యూసుఫ్ పఠాన్ భూ ఆక్రమణకు సంబంధించి వడోదర మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) నుంచి నోటీసు అందుకున్న తర్వాత గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు.తాండల్జాలోని వీఎంసీకి చెందిన ప్లాట్‌లో ఆక్రమణలను 15 రోజుల్లోగా తొలగించాలని పఠాన్‌కు జూన్ 6వ తేదీన నోటీసు జారీ చేసింది.అయితే, ఆ భూమి కోసం తాను 2012లో దరఖాస్తు చేసుకున్నానని, 2014లో కార్పొరేషన్ మరో ప్లాన్‌ను ప్రతిపాదించిందని టీఎంసీ ఎంపీ యూసఫ్ పఠానా కోర్టుకు తెలిపారు. ఇక, పఠాన్ తరపు న్యాయవాది హైకోర్టులో మాట్లాడుతూ.. నా క్లైంట్ ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నికయ్యారు.. వేరే పార్టీ (టీఎంసీ) నుంచి ఎన్నికైనందుకు అతడ్ని వేధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గత 10 ఏళ్లలో ఎలాంటి నోటీసులు ఇవ్వని వీఎంసీ.. ఎన్నికల ఫలితాలు



వెలువడిన తర్వాత అకస్మాత్తుగా జూన్ 6వ తేదీన నోటీసు పంపారు అని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కాగా, నేను వారి డిమాండ్‌ను అంగీకరించకపోతే, వారు బుల్‌డోజర్‌లను తీసుకువస్తారు అంటూ ఎంపీ యూసఫ్ పఠాన్ తెలిపారు.










# యోగా సాధన ద్వారా చక్కని శారీరక ఆరోగ్యంతోపాటు, మానసిక ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు

## కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ


భీమవరం,జూన్ 21 (రాయల్ జర్నలిజం ): యోగా సాధన ద్వారా చక్కని శారీరక ఆరోగ్యంతోపాటు, మానసిక ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చునని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని భారతీయ విద్యా భవన్ పాఠశాల నందు 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "స్వయం మరియు సమాజం కోసం యోగా"అన్న థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించిన యోగా డే కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ మన ప్రాచీన సంస్కృతిలో యోగా ఒక భాగమని, ప్రస్తుత మన జీవన విధానంలో మార్పులు వచ్చాయని, మన ప్రాచీన జీవన విధానాన్నిహాతిరిగి స్వీకరించాలని తెలిపారు. ప్రతీఒక్కరూ యోగా చేయవచ్చునని, ఎవరికీ ఎటువంటి పరిమితులు లేవని అన్నారు. అద్భుత ఫలితాలను ఇచ్చే యోగా ఇప్పుడు విశ్వవ్యాపితం అయ్యిందని అన్నారు. ఇందుకు మన ప్రధాని నరేంద్ర మోడీ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ యోగాను అభ్యసించడం ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని కోరారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని తెలిపారు. 2014లో భారత ప్రధానిగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం యోగా దినోత్సవాన్ని జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనుటకు ఆయన కృషి చేయడం జరిగిందన్నారు. మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో నాటినుండి జూన్ 21న ప్రతి ఏడాది క్రమం తప్పకుండా యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. మన భారత ప్రధాని ఎంత పని ఒత్తిడిలో వున్న, ఏ దేశ పర్యటనలో ఉన్న కూడా యోగాను అభ్యసించడం జరుగుతుందన్నారు. యోగా వారి దినచర్యలో భాగంగా ఉంటుందని తెలిపారు. యోగాను మనం చేయడమే కాకుండా మన చుట్టుపక్కల ఉన్న వ్యక్తులను కూడా ప్రోత్సహించాలన్నారు. మానసిక శారీరిక ఆరోగ్యతోపాటు శరీరానికి మెదడుకి అనుసంధారంగా యోగ పనిచేస్తుందని అన్నారు. అలాగే వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు తోడ్పడుతుందన్నారు. మంచి చక్కటి శరీర దారుఢ్యం ఏర్పడుతుందన్నారు. కేంద్ర మంత్రిగా ఎంపిక చేసే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమావేశమైన సందర్భంలో వారు ప్రత్యేకంగా యోగా గురించి ప్రస్తావించడం జరిగిందని, యోగాను ప్రతిరోజు ప్రాక్టీస్ చేయాలని స్వయంగా వారు తెలియజేసినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. మీకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలంటే ముందు మీరు ఆరోగ్యంగా ఉండాలని అప్పుడే మీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలరని ప్రధానమంత్రి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో ప్రతీ రంగంలో తీవ్ర పోటీ నెలకొందని, దానితో మానసిక ఒత్తిడికి లోనవుతున్నా రన్నారు. శారీరక శ్రమ తగ్గిందని అందువలన చిన్న వయస్సు లోనే ఉబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులకు గురవుతున్నారని, మానసిక ప్రశాంతతకు, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. యోగా ప్రాధాన్యతను గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు యోగాను జూన్ 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చదువులలో, పోటీ పరీక్షలలో మానసిక ఒత్తిడి నుండి బయటపడుటకుహాఆటలు, యోగా సాధన చేయించాలని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరు ప్రతిరోజు నిర్వహించడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ టెక్నాలజీ, ఆధునిక సాధనాలు మూలంగా శారీరక శ్రమ తగ్గిపోయిందని, ప్రతి ఒక్కరు రోజు కనీసం 20 నిముషాలు శారీరక వ్యాయామం చేయాలని తద్వారా మానసిక, శారీరక సమతౌల్యత కలుగుతుందని తెలిపారు. తొలుత కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య ఇతర అధికారులు, విద్యార్థులతో కలిసి స్వయంగా యోగాను చేయడం జరిగింది. చివరిగా పాఠశాల యాజమాన్యం కేంద్రమంత్రి, జిల్లా కలెక్టర్, తదితరులను శాలువాతో, పూలదండలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా అదనపు ఎస్పీలు భీమారావు, ఏటీవీ రవికుమార్, భారతీయ విద్యా భవన్ సెక్రటరీ యూకే విశ్వనాథరాజు, వైస్ చైర్మన్ బిహెచ్ అచ్యుత రామరాజు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు భారతీయ విద్యా భవన్ ఎక్స్ అఫీషియో మెంబర్ సామంతపూడి శ్రీరామరాజు, సెక్రటరీ కొట్టా శ్రీనివాస్, భారతీయ విద్యా భవన్ డైరెక్టర్ బివి శేషగిరిరావు, డి.ఎస్.పి నారాయణ స్వామి రెడ్డి, భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ఐ డి వై జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీరామ్, డిఎంహెచ్వో డాక్టర్ డి.మహేశ్వర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

# కూరగాయలను సబ్సిడీ ధరలకు అందించేలా చర్యలు తీసుకోవాలి



భీమవరం,జూన్ 21 (రాయల్ జర్నలిజం): రైతు బజార్ల ద్వారా కూరగాయలను సబ్సిడీ ధరలకు అందించేలా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ రకాలు ఏఏ ప్రాంతాల్లో వండుతాయో అక్కడ నుండే నేరుగా కొనుగోలు చేసి రైతు బజార్ల ద్వారా సబ్సిడీ ధరల్లో విక్రయించడానికి ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మదనపల్లెలో టమాట ఎక్కువగా దొరుకుతుందని, అక్కడినుండి టమాటాను కొనుగోలు చేయాలని సూచించారు. రానున్న రెండు రోజుల్లో ధరల్లో హెచ్చుతగ్గులను బెరీజు వేసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. భీమవరం రైతు బజార్ కు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా రైతు బజార్ లోని ఆర్వో ప్లాంటును రూ.40 వేలతో వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. నాలుగు టాయిలెట్లు మరమ్మత్తులకు సంబంధించి ప్రతిపాద నలను అందజేయాలన్నారు. రైతు బజార్లో ఏర్పాటుచేసిన మాంసం దుకాణాలు ముందు ధరలను తప్పక ప్రదర్శించాలని ఆదేశించారు. వినియోగదారులకు ఇబ్బందులేని విధంగా పార్కింగ్ ప్లేస్ లో వాహనాలు నిలుపుదలకు చర్యలు తీసుకోవా లని ఎస్టేట్ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ్ ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్. దేవానంద్ కుమార్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కె.సునీల్ కుమార్, భీమవరం రైతు బజార్ ఎస్టేట్ అధికారి ఆర్.కళ్యాణ్, ఇన్చార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.ఏ.ఎస్.ఎస్. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.


# సీఆర్సీ యోగా మిత్రమండలి వారు ఆధ్వర్యంలోఅంతర్జాతీయ యోగా దినోత్సవం



రావులపాలెం,జూన్ 21 (రాయల్ జర్నలిజం ): సీఆర్సీ యోగా మిత్రమండలి వారు ఆధ్వర్యంలోఅంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగినవి శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమంయోగా గురువు ఆయుర్వేదం ఫిజియోథెరపీ డాక్టర్ యోగా శ్రీనివాస్ పాల్గొని యోగా సభ్యులు చే యోగాసనాలు సూర్య నమస్కారాలు ప్రాణయమాలు సాధన చేయించారు ఈ కార్యక్రమంలో పలువురు యోగా గురువులు యోగా సేవకులు పాల్గొని యోగా యొక్క గొప్పతనాన్ని విశిష్టతను సభ్యులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి ఆర్ సి యోగా డైరెక్టర్ మోటూరి ప్రకాష్ రావు కర్రీ సత్తిరెడ్డి మన్యం వర్ధన్ రావు గారు మారిశెట్టి సత్యనారాయణ విల్ల రాము గునిశెట్టి నాగేంద్ర పసుపులేటి రాధాకృష్ణ పిట్ట నాగేశ్వరరావు సిద్ది రెడ్డి శీను గుర్రాల వెంకటేశ్వరావు కర్రీ భద్రారెడ్డి పాల్గొన్నారుయోగా గురువులకు యోగా సేవకులకు సన్మానం జరిగినది

# నరసాపురంలో ప్రకాశం అధ్యయన సంస్థ సమావేశం: ప్రధాన కార్యదర్శి టంగుటూరి శ్రీరామ్

హైదరాబాద్ : ప్రకాశం అధ్యయన సంస్థ ప్రధాన కార్యదర్శి టంగుటూరి శ్రీరామ్ మాట్లాడుతూ జూలై 3 వ తారీఖున పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో సమావేశం జరుగుతుందని తెలిపారు . ప్రకాశం పంతులు మొట్టమొదట పాత్రికేయులని స్వరాజ్యం పత్రికను స్థాపించి ఎన్నో సేవలందించారని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఎన్ రామచంద్రరావు బిజెపి ఎక్స్ ఎమ్మెల్సీ సీనియర్ అడ్వకేట్ సుప్రీంకోర్టు మరియు ప్రకాశం ఇనిస్టిట్యూట్ డాక్టర్ పి మోహన్ రావు రిటైర్డ్ ప్రొఫెసర్ టి రాజశేఖర్ పాల్గొంటారని జనరల్ సెక్రెటరీ టంగుటూరి శ్రీరామ్ తెలిపారు . ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జై ఆంధ్ర జై ( జై భారత్ ) భారత్ సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ జాతీయ అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ పాల్గొంటారని శ్రీరామ్ తెలిపారు . ఏపీ స్టేట్ మీడియా రిపోర్టర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని శ్రీరామ్ తెలిపారు .



# విదేశీ విద్యకు అంబేద్కర్ పేరుపై హర్షం



భీమవరం,జూన్ 21 (రాయల్ జర్నలిజం): జగనన్న విదేశీ విద్యా పథకాన్ని అంబేద్కర్ విదేశీ విద్యా పథకంగా మార్పుపై భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో స్థానిక పట్టణ అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళి అర్పించిన అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యాతో అనేకమంది పేద ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీ ఓసి విద్యార్థిని విద్యార్థులకు విదేశాలలో లక్షలాది రూపాయలు వెచ్చించి ఉన్నత విద్యాభ్యాసానికి ప్రోత్సహించారని తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ తొలగించి జగనన్న పేరుతో నామమాత్ర ఆర్థిక సహాయాన్ని అందించి పేదవిద్యార్థుల విదేశీ చదువులకు ఆటంకం కలిగించారని విమర్శించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేరు మార్చిన జగన్ విదేశీ విద్య పథకాన్ని ఎన్డీఏ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు అంబేద్కర్ విదేశీవిద్య పథకంగా తిరిగి పునర్దించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఎద్దు ఏసుపాదం మాత సురేష్ మీసాల జయరాజు టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకురి సుబ్రహ్మణ్య రాజు గూడూరి సుబ్బారావు టిడిపి నాయకులు మెరగాని నారాయణమ్మ మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమాబేగం బి.పద్మ గంధం రాధ గంటా త్రిమూర్తులు మద్దుల రాము గునుపూడి తిరుపాల్ మాంతి గణపతి విజ్జురోతు రాఘవులు పాల శ్రీరామదాసు యలమంచిలి శ్రీనివాస్ పడమట నరసింహమూర్తి నేదునూరి గంగాధర్ దొంగ వెంకటేశ్వ పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో గురువారం హిందూ సామ్రాజ్య దినోత్సవం

భీమవరం,జూన్ 21 రాయల్ జర్నలిజం):రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో గురువారం హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా భీమవరం పట్టణంలో శౌర్య యాత్ర నిర్వహించారు. చిన అమీరంలోని విజ్ఞాన భారతి స్కూల్ నుంచి ప్రారంభమైన శౌర్య యాత్రలో చత్రపతి శివాజీ విగ్రహంతో, కాషాయి జండాలతో, చత్రపతి శివాజీకి జై.... అంటూ వందలాదిమంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, హిందూ బంధు కుటుంబాలు, సత్సంగాల మహిళలు, చత్రపతి శివాజీ గాథలను పాటలుగా ఆలపిస్తూ, భీమవరం, గునుపూడి లోని ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం వరకు శౌర్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్.ఎస్. సంఘ చాలక్ మంతెన రామచంద్రరాజు మాట్లాడుతూ మొగలుల అసుర పాలన నుండి భారత భూమిని విముక్తం చేసి చత్రపతి శివాజీ మహారాజు తన సామ్రాజ్యానికి హిందూ సామ్రాజ్యంగా నామకరణం చేశారని, శివాజీ పట్టాభిషేక మహోత్సవాన్ని హిందూ సామ్రాజ్య దినోత్సవం గా జరుపుకుంటున్నామని, చత్రపతి శివాజీ పరిపాలన దక్షత, సైన్య విస్తరణ,మహిళలకు రక్షణ వంటి అంశాలు నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయని అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర శాఖ అధ్యక్షులు



వబిలిశెట్టి శ్రీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజులకే వన్నెతెచ్చిన రారాజు, మరాఠా యోధుడు, మహారాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం చత్రపతి శివాజీ అని, 50 సంవత్సరాలు జీవించినప్పటికీ, భారతదేశ చరిత్రలో శివాజీ చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన శౌర్య యాత్రలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, కాషాయ జెండాలు, తలపాగాలు ధరించి, కర్ర సాము చేస్తూ, డప్పు వాయిద్యాలతో భీమవరం పట్టణ ప్రధాన వీధుల గుండా , భారత్ మాతాకీ జై, జైశ్రీరామ్ అంటూ నినాదాలతో నిర్వహించిన సౌర్య యాత్ర అందర్నీ అలరించింది.

# యోగ విద్యా ప్రగతికి చక్కని ఆరోగ్యానికి దోహదం చేస్తుంది

## ఎస్ ఆర్ కె ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు



భీమవరం,జూన్ 21 (రాయల్ జర్నలిజం): భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజులు మాట్లాడుతూ విద్యార్థులు చక్కని శారీరక మానసిక వికాసానికి యోగ ఎంతగానో దోహదపడుతుందన్నారు. తమ కళాశాలలో ఉన్న ఎస్ ప్లస్ కోర్సుల్లో యోగా అధ్యయనం చేసిన విద్యార్థులు ఫైనల్ ఇయర్ వచ్చేనాటికి ఉత్తమ ఫలితాలతో బయటికి వెళున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు దయనందన జీవితంలో యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా కళాశాల యోగా శిక్షణ అందిస్తున్న పి రమేష్ రాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కెమిస్ట్రీ హెడ్ డాక్టర్ పి భవాని, డాక్టర్ వినోద్ కుమార్, యోగా ట్రైనర్ బాపిరాజు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య ,అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ హరిమోహన్ జి సారిక ,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సలహాదారుల సభ్యులుగా కూనపరెడ్డి ప్రసాద్

## వ్యవస్థాపక అధ్యక్షులు బీ హెచ్ సుమిత్రానందన్



నరసాపురం,జూన్ 21 (రాయల్ జర్నలిజం): జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం తెలంగాణ రాష్ట్ర సలహాదారుల సభ్యులుగా కూనపరెడ్డి ప్రసాద్ నీ నియమించమని జాతీయ అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ తెలిపారు .ఈరోజు సాయంత్రం నరసాపురం జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం నర్సాపురం కార్యాలయంలో ప్రసాద్ కు జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి హెచ్ సుమిత్రానందన్ మరియు ఏపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధికారి కొండబాబు నియామక పత్రం అందజేశారు .పదవి తీసుకున్న ప్రసాద్ మాట్లాడుతూ జూలై మొదటి వారంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లో సమావేశం ఏర్పాటు చేసి ఈ చట్టంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఆర్టిఐ 2005 చట్టం చాలా పవర్ ఫుల్ అన్నారు

# Power Up Your Career with These Power BI Certifications

In today's data-driven world, the ability to analyse information and translate it into actionable insights is a superpower. If you're looking to level up your resume and become a data rockstar, then Power BI certifications might be the key you've been searching for.

Why Power BI? Buckle Up for the Data Deluge!

Data is growing at an exponential rate, and businesses are drowning in information overload. Power BI, a user-friendly business intelligence (BI) tool from Microsoft, is here to save the day. It empowers you to wrangle data from various sources, visualise it with stunning charts and graphs, and uncover hidden patterns that can inform better decision-making.Becoming a Certified Power BI Pro: Charting Your Course to SuccessThe world is hungry for skilled data analysts, and Power BI certifications can validate your expertise and set you apart from the crowd. Here are some of the most sought-after certifications to jumpstart your data analysis journey:

Microsoft Certified: Power BI Data Analyst Associate: This entry-level certification is a great foundation for beginners. It assesses your ability to connect to data sources, create reports and dashboards, and perform basic data analysis.

Microsoft Certified: Power BI Data Analyst: Ready to take things a step further? This intermediate certification dives deeper into data modeling, advanced analytics techniques, and report sharing. Microsoft Power BI Data Analyst Professional Certificate: Offered by Coursera, this professional certificate program provides a comprehensive curriculum designed to transform you into a data analysis guru. Expect to learn about data warehousing, and performance optimisation, and even explore advanced topics like artificial intelligence (AI) for data insights.Free Power BI Resources to Supercharge Your LearningWhile certifications are impressive, don't underestimate the power of hands-on experience. Luckily, there are fantastic free resources available to hone your Power BI skills:Microsoft Power BI Learning: This official Microsoft resource offers a treasure trove of



free learning materials, including interactive tutorials, step-by-step guides, and even learning paths to guide your journey. Dive deep into specific topics or embark on a comprehensive learning path - the choice is yours!Getting Started with Power BI Desktop: This free course by Coursera Project Network is a great starting point for beginners. Learn the basics of Power BI Desktop, including importing data, creating reports, and building visualisations.Data Analysis with Power BI: This intermediate-level course, also offered by Microsoft, delves into data modeling, creating calculated columns and measures, and DAX (Data Analysis Expressions). Sharpen your analytical skills and unlock the full potential of Power BI.

Beyond the Certificate: Skills that Make You Shine

Remember, certifications are just one piece of the puzzle. Here are some ways to hone your Power BI skills and become a well-rounded data whiz:Practice Makes Perfect: There's no substitute for real-world practice. Find datasets online or use sample data provided by Microsoft to build reports and experiment with different functionalities. Embrace the Online Community: The internet is teeming with Power BI communities and forums. Connect with other data enthusiasts, ask questions, and share your learnings.Stay Curious and Keep Learning: The world of data analysis is constantly evolving. Stay up-to-date with the latest trends and technologies by attending webinars, reading industry blogs, and exploring new features in Power BI.By combining Power BI certifications with practical experience and a growth mindset, you'll be well on your way to landing your dream data analyst job. The Bureau of Labor Statistics projects a whopping 26% job growth for data analysts and statisticians by 2031, making it a field brimming with opportunity.

# Rahul Gandhi Passes Scathing Remarks on PM Modi, Calls Him 'Psychologically Broken'

New Delhi: In a sharp critique, Congress MP Rahul Gandhi has attacked Prime Minister Narendra Modi regarding the alleged irregularities in the National Eligibility cum Entrance Test (NEET) and the cancellation of the University Grants Commission National Eligibility Test (UGC-NET).Rahul Gandhi has claimed that PM Modi's silence on these issues is due to him being "crippled" and "psychologically collapsed" following the recent elections.Rahul Gandhi further said that it seems PM Modi is more concerned regarding the election of the Speaker and not bothered about NEET."The silence (of government) is because the Prime Minister is crippled. Right now, the PM's main agenda is the (election of) Speaker. He is not bothered about NEET or all these things. He is bothered about his government and Speaker. That is where his mind is," Rahul Gandhi said at a press conference on Thursday."We have a government now, and a Prime Minister now, who will find it very difficult to function. The Prime Minister, if I might say so, is psychologically broken. He has collapsed, psychologically collapsed. and knowing his personality, he will struggle to run a government like this," he added.Continuing his attack on the Prime Minister, Rahul Gandhi said that PM Modi's idea of running the government by frightening people is not working at present."Mr Modi's idea of running government is to generate fear in people, to frighten people, to make people not speak. But now people are not scared of him," he said.Rahul Gandhi further said that people ridicule PM Modi at present and this may lead to "psychological tensions" in the Prime Minister."... Now nobody in the country is afraid



of him (PM Modi). They ridicule him now. Earlier the chest was 56 inches, but now I cannot give the number, but it has become 30-32. The balloon which was so big has now become small. This will lead to psychological tensions in him and lead to many problems," he said.Rahul Gandhi further said that Narendra Modi's way of working is not similar to former Prime Ministers like Atal Vihai Vajpayee and Manmohan Singh who have led coalition governments in the past."If there had been a leader like Vajpayee or Manmohan Singh who had humility, respected people, listened to them, he could have worked in such a situation. But this is not Narendra Modi's style. Narendra Modi cannot listen to anyone, cannot work without force," he said.

**Rahul Gandhi Hints At 'Internal Problems' In BJP**

Rahul Gandhi also hinted that there are internal problems in the Bharatiya Janata Party and the Rashtriya Swayamsevak Sangh as well."There are internal problems too, there are problems in their party, there are issues in their parent organization," he said.The Congress MP from Rae Bareli further said that people have now realised that they are "sitting on a disaster" and they are no longer quiet like before."Before the elections, it was clear that there was massive control of the media, other institutions, so people were quiet. Now people are clear that we are sitting on a disaster and we have got a government that is crippled and cannot do the job. It is literally walking around on one leg," Rahul Gandhi said.Acknowledging that the 'paper leak' issue is a crisis, Rahul Gandhi said, "Yes, it is a crisis, a profound national crisis, it's an economic crisis, it's an educational crisis, institutional crisis. But I don't see any response. I don't even see the capability of a response."Speaking about the people who have been arrested from Bihar in the "paper leak" case, he said, "Regarding Bihar, we have said that there should be an inquiry and action should be taken against those who have leaked the paper."When asked if he will raise the NEET issue and the UGC-NET exam cancellation in Parliament, Rahul Gandhi said, "Yes, we will raise the issue in Parliament."Rahul Gandhi also pointed out that the opposition is strong at present and the political situation is "interesting"."Moreover, there is a very strong opposition, so it is a very interesting time," he said.Highlighting the pressures faced by the students appearing for these competitive examinations, Rahul Gandhi said, "There is a huge pressure on our students and the pressure comes from a number of directions. The first direction is the large-scale unemployment that is there in the country. Everybody understands it, everybody knows it and one of the reasons the government suffered in the elections was that all youngsters believe that PM Modi is incapable of solving the employment problem. There is huge pressure because of this and there is very few avenues for students in all areas."

# Education Ministry seeking to bring internal changes in NTA



The education ministry is considering bringing certain internal reforms to the National Testing Agency to make it a test agency that will conduct zero-error examinations in the future.Currently, discussions are on assessing the shortcomings that are resulting in cases of cheating, impersonation, and paper leaks. Presently, the NEET UG exam and the now cancelled UGC NET exam have become present examples where these cases have come to light.The centre has taken into account irregularities in some centres where time loss was found to be a factor that created panic among students.Especially the case investigation done by Patna police on the paper leak that was recently accepted by the government's education ministry.In a press conference, the education minister Dharmendra Pradhan agreed that they were quick to jump the gun on the paper leak issue as they were awaiting evidences to that effect. Bihar police authorities were the first ones to point out a paper leak module for which 13 arrests were made right after the NEET UG exam was done in Patna.Sources further indicated that at present there has been no thought to cancel the NEET UG paper. Minister Dharmendra Pradhan also made it clear in a press conference that for a few concentrated incidents of malpractice, the future of all students cannot be put in jeopardy.The rules of the Public Examinations (Prevention of Unfair Means) Bill, 2024 are currently being formulated by the law ministry, the minister said. The bill was passed by the parliament in the last session.

# Ahmadi community allegedly faces arrests over Eid rituals

Islamabad [Pakistan], June 20 : The Ahmadi community in Pakistan is reportedly enduring severe persecution, with recent incidents of arrests emerging during Eid-al-Adha celebrations.According to reports and social media claims, several members of the Ahmadi community were arrested under allegations of performing animal sacrifices, which are prohibited for Ahmadis under Pakistani law. Ahmadis are classified as non-Muslims in Pakistan and are barred from observing certain Islamic rituals.Prominent Pakistani journalist Arshad Yousafzai shared a video on social media platform X alleging that Tehreek-e-Labbaik Pakistan (TLP) extremists, in collaboration with the Sindh Police, detained Ahmadis in Karachi simply for celebrating Eid. "It's beyond understanding on whose behalf police and TLP terrorists are conducting this aggressive campaign against a peaceful community. Why is this happening?" Arshad questioned.Social media echoed similar sentiments, with users like Forooq Ahmad highlighting instances across Pakistan, particularly in Punjab, where Ahmadis faced harassment and arrests during Eid festivities. Forooq Ahmad mentioned the case of Mubasher Iqbal from Toba Tek Singh, who was reportedly arrested at home for sacrificing a goat, an act considered illegal for Ahmadis.The incidents have sparked renewed discussions on religious freedom and human rights in Pakistan, where minority communities, including Ahmadis, face systematic discrimination and violence.Even during his Eid sermon, Hazrat Mirza Masroor Ahmad, World Head of the Ahmadiyya Muslim Community, condemned the injustices perpetrated by extremist religious leaders in Pakistan. The Ahmadiyya Muslim Communi ty's International Press & Media Office posted on X, "Even on this joyous day of Eid-ul-Adha, so-called clerics are preventing Ahmadi Muslims from the sacrificial rites and traditions of Eid. Ahmadi Muslims are being arrested, harassed, and persecuted merely for taking part in the Islamic rites and joys of Eid which Muslims around the world are commemorating .""The acts of these radical clerics show they have no fear of God and consider persecution as a service to God. But they are trying to take the place of God by determining who is a Muslim and who is not. Quoting 22:38 of the Holy Qur'an, His Holiness said animal sacrifice alone will not please God. Instead, it is the righteousness of the heart which reaches Him."

# Fall at PM's feet again: Tejashwi Yadav to Nitish Kumar after court's quota order

Rashtriya Janata Dal (RJD) leader Tejashwi Yadav has questioned the "silence" of Bihar Chief Minister Nitish Kumar after thePatna High Court scrapped the state government's decisionto raise quotas for deprived classes. Speaking to the media on Thursday, Tejwashwi Yadav asked Nitish Kumar to urge Prime Minister Narendra Modi to put reservation in the Ninth Schedule of the Constitution, which contains a list of central and state laws that cannot be challenged in courts."He (Nitish) has fallen at the Prime Minister's feet several times. I urge him (Nitish) to do it one more time to make reservation a part of the Ninth Schedule," Yadav said.The former Deputy Chief Minister also accused the BJP of being "anti-reservation"."We are hurt and we were suspecting this earlier that the BJP will try to stop the reservation. We already said this during elections that BJP people are against the reservation. You must be aware that when we conducted the caste-based survey, people of BJP filed PIL to try to stop it, but we won at



the end. I don't understand why the Chief Minister is silent on this," Tejashwi Yadav said.Earlier in the day, the Patna High Court struck down the Bihar government's decision to raise quotas for Dalits, backward classes and tribals from 50 to 65 per cent."I will be writing to him (Nitish Kumar) to suggest that he lead an all-party delegation, which would meet the PM and seek remedial measures," said Yadav."As far as legal remedy is concerned, the RJD will move the Supreme Court against the high court order if the state government fails to rise to the occasion," said the RJD leader, who was the deputy CM when Bihar came out with the report of the caste survey, which pointed out a rise in population of SCs, STs, OBCs and extremely backward classes.

# US lawmakers congratulate PM Modi on win




New Delhi,: A visiting US Congressional delegation, which had met the Dalai Lama in Dharamsala earlier this week riling the Chinese, on Thursday called on Prime Minister Narendra Modi.On their return to Delhi late on Wednesday, the delegation called on External Affairs Minister S Jaishankar.

**Beijing says 'respect our sensitivities'**

China on Thursday asked the Dalai Lama to thoroughly reflect and completely correct his political propositions for it to hold talks with him and asked the US to respect its sensitivity and importance to Tibet-related issues as Washington is set to pass a tough Tibet policy law.Though the seven-member delegation did not touch on Tibet during its interaction with PM Modi and instead discussed bilateral issues, sources said the signals coming from their interaction with the top Indian leadership soon after the interaction with the Dalai Lama were unmistakable.China has already reacted angrily to the seven legislators from both aisles of the US Congress visiting Dharamsala with Speaker Emerita Nancy Pelosi comparing Chinese President Xi Jinping with Dalai Lama receiving wide coverage. Pelosi had also controversially visited Taipei in 2022. It led to retaliatory, week-long drills by the Chinese military around Taiwan Island. An official news release said the US delegation appreciated the scale, fairness and transparency of elections and democratic processes in India and congratulated PM Modi on his election for the third consecutive term. The PM highlighted the significant role played by the consistent and bipartisan support of the US Congress in advancing India-US ties, it added.PM Modi with US House ex-Speaker Nancy Pelosi in New Delhi.

# BJP Has Proved to Be the Kiss of Death for Ajit Pawar

The question being asked in Maharashtra's political circles is whether the controversial deputy chief minister, Ajit Pawar, has become the 'Nadendla Bhaskara Rao' of Maharashtra as the clock ticks towards the Assembly polls.Rao faced ignominy four decades ago when he became Andhra Pradhesh's chief minister, replacing Telugu Desam Party founder N.T. Rama Rao, in a Congress-backed operation performed by controversial governor Ram Lal. Rao served the shortest term till date - 31 days.For Ajit, better known as 'Dada' in state politics, it is a bizarre riches-to-rags story, unheard of in recent times. On a slippery slope after the Lok Sabha elections, he and his party have been struck by a series of developments that could turn politically fatal.Ajit's faction of the Nationalist Congress Party (NCP) has failed to secure a place in the Union Cabinet despite being part of the NDA. The growing discourse within the BJP in Maharashtra, as well as Eknath Shinde's Shiv Sena, is unnerving. The call to 'dump Ajit and his party' is gaining momentum.Ramdas Kadam, a Shiv Sena leader (Shinde faction), took potshots at Ajit, saying it would have been better if Ajit's entry into the Mahayuti would have been delayed. With Ajit becoming the bone of contention, such attacks are bound to grow in the days to come. This could also be part of the BJP's game plan to force Ajit to accept less seats in the upcoming polls. The BJP has to tread with care as Shinde Sena's profile grows.The fact of the matter is that no one wants Ajit as there is no such thing as a free lunch in politics. Ajit has created a record for the longest tenure as deputy chief minister in Maharashtra, and perhaps in the country, and is known as one of the most competent ministers in the state.Another leader who faced a similar fate is Dushyant Chautala, grandson of the late Devi Lal, after the BJP threw him out of the coalition in Haryana unceremoniously not too long ago. But the Jannayak Janta Party chief is a fluke in Haryana politics.Ajit's dramatic operation a



year ago - on July 3 to be exact, to ditch his uncle Sharad Pawar and split his party to become the deputy chief minister - was aimed at becoming the chief minister in the future.Ajit was being probed for various scandals, including the Rs 70,000 crore irrigation scam, about which the Prime Minister had targeted the NCP just three days before the 64-year-old leader joined the BJP-dominated government.Time to Dismantle the Narendra Modi Personality CultAjit's grudge was that Sharad Pawar was the obstacle to his becoming Chief Minister. Now, things have reached such a pass that there is a question mark over whether Ajit could even become an MLA again from his fiefdom of Baramati.It seems that the association with the BJP could have proved the kiss of death politically for both Dshyant and Ajit. Both had won the polls on an anti-BJP platform.But the BJP, having long sought to undermine Sharad Pawar, had been nurturing Ajit and his ambitions subtly but surely. As the Leader of the Opposition a year ago, Ajit treated the BJP with kid gloves and more than once praised Modi's leadership.The 'Operation Demolition Sharad Pawar' during the prestigious Lok Sabha election in his pocket borough of Baramati was orchestrated by the BJP, led by Prime Minister Narendra Modi and Home Minister Amit Shah, with Ajit as the 'actor'. The BJP virtually forced him to field his wife, Sunetra, effectively putting him to the test in Baramati.Since failing the test, nothing has gone right for Ajit. His faction of the NCP has become a house of cards - one that might collapse sooner rather than later. Reports have it that his faction could be in for a free-fall ahead of the Assembly polls.A leader of Sharad's faction has claimed that up to 19 of Ajit's MLAs are in touch with them. Reports suggest that these MLAs might desert Ajit after the conclusion of the Assembly session beginning next week. No one wants to forgo the funds allocated to their constituencies ahead of the polls due in October-November. Ajit, handling the finance portfolio, is in a whirlpool.According to reports, Sharad could field one of his grandsons, Yugendra, from Baramati that has been held by Ajit for more than two decades. Yugendra is the son of Ajit's younger brother Srinivas, who sided with his uncle from day one.The NCP leader has stirred a hornet's nest by compelling the BJP to send his wife, Sunetra, to the Rajya Sabha. This has led to internal problems, with several senior leaders becoming unhappy.One of them is senior minister Chagan Bhujbal, the OBC face of the party, who reportedly is in search of greener pastures. Shiv Sena led by Uddhav Thackeray has slammed the door on him after reports appeared that Bhujbal, a former Shiv Sainik, was keen to join the party.Ajit has secured just one out of the four seats it contested in the state and its vote share is an abysmally low of 3.61%. The cup of woes is overflowing for Ajit as the party's nominee, Praful Patel, failed to get a place in the Union Cabinet. The BJP expressed its inability to make him a Cabinet minister when the party's strength in the Lok Sabha is just 1.What has worsened things is that the party's several Assembly strongholds fell like ninepins as the candidates of the Maha Vikas Aghadi, including the Congress, Shiv Sena (UBT) and Sharad'S NCP got massive leads in Assembly segments held by Ajit's men. It indicates that the party MLAs have sensed the winning side and are subtly dumping their party to cross over at the right time.What has come as a straw on the camel's back is that the RSS, through its mouthpiece, The Organiser, is rubbing salt in Ajit's wounds. In an article by senior Sangh researcher Ratan Sharada, The Organiser has questioned the BJP's tie-up with the controversial leader.

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# ఎన్టీఆర్ - నీల్ మూవీ కొత్త అప్‌డేట్!



ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా ను చేస్తున్నాడు. మరో వైపు బాలీవుడ్ లో హృతిక్ రోషన్ తో కలిసి వార్ 2 లో నటిస్తున్నాడు. ఈ రెండు సినిమాలు ఇంకా షూటింగ్ దశలో ఉండగానే కేజీఎఫ్ చిత్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ సినిమా పట్టాలెక్కబోతుంది. ఇటీవల ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మైత్రి మూవీ మేకర్స్ వారు ఆసక్తికర ప్రకటన చేయడం జరిగింది. ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబో మూవీని ఆగస్టు నుంచి పట్టాలెక్కించబోతున్నట్లుగా ప్రకటన చేశారు. ప్రస్తుతం సలార్ 2 చేస్తున్న ప్రశాంత్ నీల్ నిజంగానే ఆగస్టు లో ఎన్టీఆర్ సినిమా మొదలు పెట్టేనా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎన్టీఆర్ దేవర మరియు వార్ 2 సినిమా ల షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పటికీ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమాకు డేట్లు ఇచ్చేందుకు ఓకే చెప్పాడట. ప్రస్తుతం స్క్రిప్ట్ చివరి దశ పనులు జరుగుతున్నాయి. ఎన్టీఆర్ కి అత్యంత సన్నిహితులు ఫైనల్ వర్షన్ స్క్రిప్ట్ చర్చల్లో పాల్గొన్నారని సమాచారం అందుతోంది. డ్రాగన్ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ ను నెగటివ్ షేడ్స్ లో చూపించబోతున్నాడని కూడా సమాచారం అందుతోంది. కేజీఎఫ్ మరియు సలార్ సినిమాల తర్వాత దర్శకుడు ప్రశాంత్ నీల్ స్థాయి ఏంటో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత ఎన్టీఆర్ స్థాయి కూడా అమాంతం పెరిగింది. అందుకే వీరిద్దరి కాంబోలో రాబోతున్న సినిమా పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని నెలకొంది. ఏకంగా వెయ్యి కోట్ల టార్గెట్ తో ఈ సినిమా రాబోతున్నట్లుగా ఇప్పటి నుంచే ఫ్యాన్స్ మాట్లాడుకుంటున్నారు.

# త్రిష కూడా రెండేళ్ల తర్వాతే అంటుందట..?



రెండు దశాబ్దాలుగా సౌత్ సినీ ఆడియన్స్ ని అలరిస్తూ ఇప్పటికీ అదే ఫాం క్రేజ్ కొనసాగిస్తుంది చెన్నై చిన్నది త్రిష కృష్ణన్. మధ్యలో కొన్నాళ్లు కెరీర్ నత్త నడక నడిచినా తనకు మళ్లీ మంచి రోజులు వస్తాయని నమ్మి అలానే కొనసాగింది. త్రిష సంకల్ప బలమో ఏమో కానీ మళ్లీ తిరిగి అమ్మడు సూపర్ ఫాం లోకి వచ్చింది. వరుస స్టార్ సినిమాలు ఆమెను బిజీ అయ్యేలా చేశాయి. కోలీవుడ్ లో పి.ఎస్ 1, 2, దళపతి విజయ్ తో లియో ఇలా వరుస అవకాశాలు అమ్మడిని టాప్ లో ఉండేలా చేశాయి. ఈ క్రేజ్ తో తెలుగులో కూడా అవకాశాలు అందుకుంటుంది త్రిష. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా తర్వాత మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది. అటు తమిళంలో ఇటు తెలుగులో దాదాపు నాలుగు సినిమాల దాకా చేతిలో ఉన్న త్రిష కొత్త సినిమాకు సైన్ చేయాలంటే అది రెండేళ్ల తర్వాతే అని అంటున్నారు. కోలీవుడ్ లో త్రిష చేస్తున్న ప్రతి ప్రాజెక్ట్ భారీ అంచనాలతో వస్తున్నాయి. మెగా విశ్వంభర కూడా ఆమెకు తెలుగులో మంచి బ్రేక్ ఇవ్వనుంది. అందుకే చేస్తున్న సినిమాలకు తన పూర్తి స్థాయి డేట్స్ ఇచ్చిన త్రిష కొత్త సినిమాకు సైన్ చేయాలంటే ఇప్పటివరకు కమిటైన సినిమాలు పూర్తి చేయాలని అంటుందట. అంతేకాదు ఈ వరుస సినిమాల క్రేజ్ వల్ల అమ్మడు రెమ్యునరేషన్ కూడా పెంచేసినట్టు తెలుస్తుంది. త్రిష సీనియారిటీ సినిమాలకు హెల్ప్ అవుతుందని అమ్మడు అడిగినంత ఇచ్చేస్తున్నారట మేకర్స్. నీ మనసు నాకు తెలుసు నుంచి రాబోతున్న విశ్వంభర వరకు త్రిష చేసిన సినిమాల్లో తను ఎప్పుడు ఫెయిల్ అవ్వలేదు. ఐతే కెరీర్ కొన్నాళ్లు కేవలం సొంత భాష తమిళ పరిశ్రమకే పరిమితం చేసిన త్రిష మళ్లీ ఇన్నాళ్లకు ఇతర భాషల్లో ఆఫర్లు అందుకుంటుంది. అమ్మడు ఫాం చూస్తుంటే బాలీవుడ్ నుంచి కూడా ఆఫర్లు అందుకునేలా ఉందని చెప్పొచ్చు. కెరీర్ ఈ రేంజ్ జోష్ కనబరుస్తున్న త్రిష మీద పెళ్లి వార్తలు కూడా ఆగట్లేదు. కానీ కెరీర్ అంత ఆశాజనకంగా లేనప్పుడే పెళ్లికి దూరంగా ఉన్న త్రిష ఇంత బిజీలో మ్యారేజ్ పై అసలు ఆలోచించే ప్రసక్తే లేదని తెలుస్తుంది.

# ఇప్పుడు ఆ విషయం వద్దన్న కమల్..!



యూనివర్శల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఇండియన్ 2 సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. జులై మొదటి వారం నుంచి ఇండియన్ 2 ప్రమోషనల్ ఈవెంట్స్ మొదలు అవ్వబోతున్నట్లుగా శంకర్ టీం నుంచి సమాచారం అందుతోంది. ఈలోపు కమల్ హాసన్ తాను ముఖ్య పాత్రలో నటించిన కల్కి 2898 ఏడీ సినిమా ప్రమోషన్ లో పాల్గొంటున్నాడు. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన కల్కి సినిమా మరో అయిదు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. కల్కి ప్రమోషన్ లో భాగంగా ముంబైలో భారీ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో కమల్ హాసన్ కూడా పాల్గొన్నాడు. ఆ సమయంలో ఒక జర్నలిస్ట్ ఇండియన్ 2 గురించి ప్రశ్నించే ప్రయత్నం చేశాడు. వెంటనే కమల్ హాసన్ ప్రస్తుతం ఆ విషయాలు వద్దు అన్నట్లుగా సున్నితంగా వారించాడు. ఇండియన్ 2 సినిమా గురించి మాట్లాడే సమయం కాదు. ముందు ముందు ఆ సినిమా గురించి చాలా వేదికల నుంచి మాట్లాడబోతున్నాను. ప్రస్తుతానికి కల్కి గురించి తప్ప మరే విషయాలను తనను అడగవద్దు అన్నట్లుగా జర్నలిస్ట్ లతో ఆఫ్ ది రికార్డ్ కమల్ హాసన్ అన్నట్లుగా సమాచారం అందుతోంది. కల్కి సినిమాలో చిన్న పాత్రలో నటించిన కమల్ హాసన్ పూర్తి స్థాయి ప్రమోషనల్ ఈవెంట్స్ లో పాల్గొనడం అభినందనీయం అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనిపించేది కొద్ది సమయంలో అయిన కూడా కల్కి లో కమల్ హాసన్ పాత్ర చాలా స్పెషల్ అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. చాలా ఏళ్ల క్రితం వచ్చిన భారతీయుడు సినిమాకు ఇండియన్ 2 సీక్వెల్ అనే విషయం తెల్సిందే. అయిదు ఏళ్లుగా సాగుతూ వస్తున్న ఇండియన్ 2 ఎట్టకేలకు విడుదలకు సిద్ధం అయ్యింది. వెయ్యి కోట్ల వసూళ్ల టార్గెట్ తో ఇండియన్ 2 బాక్సాఫీస్ వద్ద బరిలో దిగబోతుంది.

# ఇంత బోల్డ్ గా మాట్లాడొద్దు శ్రీలీల...!



టాలీవుడ్ ప్రేక్షకులకు కొత్త 'పెళ్లి సందడి' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. మొదటి సినిమా డిజాస్టర్ అయినా కూడా లక్కీగా టాలీవుడ్ లో మంచి ఆఫర్లు దక్కాయి. ధమాకా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం వల్ల శ్రీలీల ఒకే సారి డజను సినిమా ఆఫర్లను సొంతం చేసుకుంది. మహేష్ బాబు కు జోడీగా గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం సొంతం చేసుకుంది. ఆ మధ్య బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ పడటంతో స్లో అయిన శ్రీలీల మళ్లీ స్పీడ్ పెంచింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ప్రస్తుతం ఈమె చేతిలో నాలుగు అయిదు సినిమాలు ఉన్నాయట. కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా తమిళంలో కూడా ఈ అమ్మడు సినిమాలు చేస్తుంది. కన్నడంలో ఈ అమ్మడికి పెద్ద హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వస్తున్నాయని సమాచారం అందుతోంది. మొత్తానికి శ్రీలీల బిజీ బిజీగా ఉంది. తాజాగా ఈ అమ్మడు ఒక చిట్ చాట్ లో ఆసక్తికర విషయాలను వెల్లడించి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. కెరీర్ లో ఇంతగా సక్సెస్ అవ్వడానికి కారణం ఏంటి, మీరు పాటించే ప్రణాళికలు ఏంటి అన్నట్టుగా ప్రశ్నించిన సమయంలో అలాంటివి ఏమీ లేవు అన్నది. భవిష్యత్తు గురించి పెద్ద పెద్ద ప్రణాళికలు వేసుకుంటూ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు ని ప్లాన్ చేయడం అనేది నాకు తలకు మించిన భారం. అందుకే అలాంటి భారంను మోయకుండా ప్రస్తుతంను ఎంజాయ్ చేస్తాను. ఇప్పటికిప్పుడు ఏం చేస్తే బాగుంటుంది అనేది నేను ఆలోచిస్తాను. అందుకే వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తాను. సినిమాల పట్ల నాకు ఉన్న అభిరుచి, నా ఆసక్తులతో పాటు నా డాన్స్ నన్ను ఇక్కడి వరకు తీసుకు వచ్చాయంది. అయితే కొందరు మాత్రం ఈమె మాటలను తప్పుబడుతున్నారు. మరీ ఇంత బోల్డ్ గా మాట్లాడటం సరి కాదు. నేను చాలా కష్టపడ్డాను, చాలా వ్యూహాత్మకంగా ఇండస్ట్రీలో అడుగు పెట్టి సినిమాలు చేస్తున్నాను అన్నట్లుగా ఇతర హీరోయిన్స్ మాదిరిగా చెప్పాలంటూ శ్రీలీల ఫ్యాన్స్ కొందరు సోషల్ మీడియా ద్వారా హితవు పలికే ప్రయత్నాలు చేస్తున్నారు. మరి వారి మాటలను ఈ అమ్మడు పట్టించుకుంటుందా అనేది చూడాలి. సినిమా ఇండస్ట్రీలో వ్యూహాల కంటే అనూహ్య పరిణామాలు ఎక్కువగా ఉంటాయి. కనుక వేటికి అయినా సిద్ధం అన్నట్టుగా ఉండాలి, ప్రతి అవకాశం ను సద్వినియోగం చేసుకోవడం కోసం కష్టపడాలని కొత్త వారికి శ్రీలీల సలహాలు ఇచ్చింది. ఇటీవలే ఈ అమ్మడు రవితేజ సినిమాలో హీరోయిన్ గా నటించేందుకు ఎంపిక అయ్యింది. మరో వైపు పవన్ మూవీలో కూడా ఈ అమ్మడు నటించబోతున్న విషయం తెల్సిందే.

# తెలుగు రాష్ట్రాల్లో కల్కి ప్రీరిలీజ్ క్యాన్సిల్?




మోస్ట్ అవైటెడ్ 2024 చిత్రం %-%కల్కి 2898 %ూణ-% చివరి ట్రైలర్ ఈ రోజు సాయంత్రం 6 గంటలకు ఆవిష్కరించనున్నారు. ప్రభాస్ అభిమానులు దీనిని చూసేందుకు చాలా ఉత్సాహంగా ఉన్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూన్ 27న భారీ విడుదలకు సిద్ధంగా ఉంది. ముంబైలో జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ హిందీ బెల్ట్‌లో ఉత్సాహాన్ని పెంచింది. భారతదేశంలో తొలి సైన్స్ ఫిక్షన్ సినిమాని వీక్షించాలని సర్వత్రా ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ఫిల్మ్ సర్కిల్స్ గుసగుసల ప్రకారం.. ముంబైలో ఈవెంట్ జరిగిన కానీ, అశ్వనిదత్ బృందం ఆంధ్రప్రదేశ్ – తెలంగాణలో ఎలాంటి ప్రీ-రిలీజ్ ఈవెంట్ ని ప్లాన్ చేయలేదని గుసగుస వినిపిస్తోంది. ముందుగా ఈ మెగా ఈవెంట్‌ను అమరావతిలో నిర్వహిస్తారని వార్తలు వచ్చినా.. ఆ తర్వాత వేదికను హైదరాబాద్‌కు మార్చినట్లు ప్రచారమైంది. కానీ ఇప్పుడు రూట్ మారింది. రూమర్స్ ప్రకారం.. తెలుగు రాష్ట్రాల్లో ఎటువంటి ఈవెంట్ నిర్వహించకూడదని మేకర్స్ నిర్ణయించుకున్నారని ప్రచారమవుతోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఆసక్తికరంగా సలార్ విడుదలకు ముందు ఎటువంటి ప్రత్యేక కార్యక్రమం కూడా చేయలేదు. కల్కి 2898 %ూణ% మేకర్స్ మొదటి నుండి ప్రత్యేకమైన ప్రమోషన్‌లతో దూసుకెళ్లారు. మొదట్లో ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో ప్రత్యేక ప్రోమోలను టెలికాస్ట్ చేసి సినిమాను మార్కెట్ చేశారు. అనంతరం ప్రత్యేకంగా రూపొందించిన బుజ్జి వాహనాన్ని దేశవ్యాప్తంగా ప్రదర్శించడం ప్రారంభించారు. ఇప్పుడు దర్శకుడు నాగ్ అశ్విన్ ఇంటర్వ్యూలో ప్రత్యేక ఎపిసోడ్‌లు ఆన్‌లైన్‌లో విడుదల అవుతున్నాయి. వీటన్నిటితో కల్కి చిత్రానికి కావాల్సినంత ప్రచారం దక్కింది. అందుకే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఈవెంట్ కోసం తపించడం లేదని తెలిసింది. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొణె, కమల్ హాసన్, దిశా పటానీ, పశుపతి, రాజేంద్ర ప్రసాద్, శాశ్వత ఛటర్జీ, శోభన తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్విని దత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. సంతోష్ నారాయణన్ స్వరాలు సమకూర్చారు.

# బుమ్రాకు ఫ్రీహ్యాండ్..బౌలింగ్ కోచ్ కూడా జోక్యం చేసుకోడు



టీ20 ప్రపంచకప్‌లో ప్రత్యర్థి జట్లను వణికిస్తున్న బౌలర్ బుమ్రా. ప్రతి మ్యాచ్‌లో భారత్‌కు వెన్నెముకలా ఉండి విజయాన్ని అందిస్తున్నాడు. జట్టులో కూడా అతడి ప్రణాళికలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చేశారు. ఈ విషయాన్ని సహచరుడు అక్షర్ పటేల్ స్వయంగా వెల్లడించాడు. వాస్తవానికి బుమ్రా విషయంలో బౌలింగ్ కోచ్ కూడా పెద్దగా జోక్యం చేసుకోడంట.. స్వేచ్ఛగా ఈ పేసర్ తన వ్యూహాలను అమలుచేస్తాడట. అఫ్గాన్‌తో మ్యాచ్ అనంతరం అక్షర్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ బుమ్రా విషయంలో జట్టు ఓ ప్రత్యేక వైఖరిని అవలంభిస్తోందని పేర్కొన్నారు. అతడికి మ్యాచ్‌పై స్పష్టమైన అవగాహన ఉంటుందని.. ఎప్పుడు ఏం చేయాలో తెలుసునని పేర్కొన్నాడు. "బుమ్రా బౌలింగ్ గురించి జట్టులో ఎవరూ పెద్దగా మాట్లాడరు. ఎప్పుడు ఏం చేయాలో.. ఏం చేయకూడదో అతడికి బాగా తెలుసు. బౌలింగ్ కోచ్ కూడా ఎక్కువ ఇన్‌పుట్‌లు ఇచ్చి అతడిని అనవసరమైన గందరగోళానికి గురిచేయడు. బాగా ఆడుతున్నావు అని మాత్రమే చెబుతాడు. ప్లానింగ్ సమయంలో కూడా నీ వ్యూహాలు విజయవంతమవుతున్నాయి.. అనుకున్నట్లు బౌలింగ్ చేయమని చెబుతాడు" అని అక్షర్ పటేల్ పేర్కొన్నాడు. బుమ్రా తర్వాత బౌలింగ్‌కు వచ్చీ రావడంతోనే వికెట్ తీయడంపై అక్షర్ స్పందిస్తూ.. "జస్ప్రీత్ బుమ్రా ప్రపంచ శ్రేణి బౌలర్. ఎలాంటి కఠిన పరిస్థితినైనా ఎదుర్కోగల బౌలింగ్ దళం మాకుంది. అలాంటి సమయంలో మా శక్తి సామర్థ్యాలు, బలహీనతలు ఏమిటో స్పష్టంగా తెలిసిఉండాలి. ఏ బౌలర్‌తోనూ పోల్చుకోకూడదు. ఆ వికెట్ నాకు ఎలా ఉపయోగపడుతుందో ఆలోచించాను.. రెండు బంతులు వేశాక అవగాహన వచ్చింది. ఆ తర్వాత నా పేస్, లెంగ్త్‌ను మార్చాను. ఫలితం వచ్చింది. అవతల ఎండ్ నుంచి అత్యుత్తమ బౌలింగ్ వేస్తుండటంతో నేను అలానే చేయాలని అనుకోను. ఆ పరిస్థితుల్లో పూర్తిస్థాయిలో ఎలా ఆడగలనో ఆలోచించాను. అదే నా ప్లాన్" అని అక్షర్ పేర్కొన్నాడు. సూపర్-8ను మాత్రం ఘనవిజయంతో మొదలుపెట్టింది. గురువారం రోహిత్‌సేన 47 పరుగుల తేడాతో అఫ్గానిస్థాన్‌ను చిత్తు చేసింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 181 పరుగులు సాధించింది. అఫ్గాన్ 20 ఓవర్లలో 134 పరుగులకే కుప్పకూలింది.

# రోహిత్ శర్మ ఔట్.. అది బలహీనత కాదు: గావస్కర్



టీ20 ప్రపంచ కప్ సూపర్-8 పోరును భారత్ ఘనంగా ప్రారంభించింది. అఫ్గానిస్థాన్‌ను ఓడించింది. అయితే, టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కేవలం 8 పరుగులకే పెవిలియన్‌కు చేరి నిరాశపరిచాడు. అఫ్గాన్ బౌలర్ ఫరూఖీ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించి మిడాన్‌లో దొరికిపోయాడు. తొలి ఓవర్ నుంచే పేస్ బౌలింగ్‌లో ఇబ్బందిపడినట్లు అనిపించాడు. దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించినా కుదరలేదు. ఈ క్రమంలో రోహిత్ ఆటతీరుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "రోహిత్ శర్మ ఎంతో అనుభవం కలిగిన క్రికెటర్. ఎలా ఆడాలనేది అతడికి తెలుసు. శైలిని మార్చుకోవాలని చెప్పడం సరైంది కాదు. బౌలర్‌ను బట్టి అక్కడ ఆడాల్సి ఉంటుంది. కొన్నిసార్లు దూకుడుగా వెళ్లినా వికెట్ ఇవ్వాల్సిన పరిస్థితి. ఆఫ్‌సైడ్ వేసినా లెగ్‌సైడ్ ఆడుతున్నాడంటే కారణం ఉండొచ్చు. రోహిత్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టన్నుల కొద్దీ పరుగులు చేశాడు. ఏదొక సమయంలో బ్యాటర్ ఔట్ కావాల్సిందే. అలాగని ఆఫ్‌స్టంప్ ఆవల వేసిన బంతిని ఆడే క్రమంలో పెవిలియన్‌కు చేరితే దానిని బలహీనతగా భావించక్కర్లేదు. అంతర్జాతీయ క్రికెట్‌లో 15 వేల పరుగులు చేసి.. 30 లేదా 40 సార్లు ఆఫ్‌స్టంప్ బంతులను ఆడుతూ ఔటైనా సరే ఆందోళన అవసరం లేదు" అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

### అది నీ క్యాచే.. పంత్‌తో రోహిత్

అఫ్గాన్‌తో మ్యాచ్ సందర్భంగా కెప్టెన్ రోహిత్, రిషభ్ పంత్‌ల మధ్య సరదా సన్నివేశం చోటుచేసుకుంది. కుల్‌దీప్ వేసిన (ఇన్నింగ్స్ 11వ ఓవర్) బంతిని గుల్బాదిన్ నైబ్ భారీ షాట్ కొట్టేందుకు ప్రయత్నించాడు. కానీ, బంతి పైకి లేవడంతో వికెట్ కీపర్ పంత్ పరుగెత్తుకుంటూ వచ్చి క్యాచ్‌ను అందుకొన్నాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న రోహిత్‌ను రావద్దని అరుస్తూ చెప్పాడు. దీంతో 'అది నీ క్యాచే.. నీదే' అంటూ రోహిత్ అన్న మాటలు మైక్స్‌లో వినిపించాయి. పంత్ ఆ బంతిని అందుకొన్న తర్వాత దానిని రోహిత్ వైపు సరదాగా విసిరాడు. ఈ వీడియోను ఐసీసీ సోషల్ మీడియాలో షేర్ చేసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com